






నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 17, మే, 2025









## చివరి గింజ వరకు మద్దతు ధరపై

# ధాన్యం కొనుగోలు..

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.
- హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు
- ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి

వివరాలు 2లో..

**ఖమ్మం, సూర్య బ్యూరో మే -16 :** యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియాలో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తలపై స్పందించాలని, సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు.



## ప్రజలకు మౌలిక వసతులు

# కల్పనకు ప్రాధాన్యత

- పాల్వంచ పట్టణ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పనులు పూర్తిస్థాయిలో చేపట్టాం
- రహదారులు, త్రాగునీరు, విద్యుత్ సమస్యకు శాశ్వత పరిస్కారం లభిస్తుంది
- కార్పొరేషన్ ఏర్పాటుతో నగరాలకు ధీటుగా అభివృద్ధి చేసుకుందాం
- రాష్ట్ర మంత్రి భట్టి పర్యటనను జయప్రదం చేయండి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- రూ 1 కోటి 95 లక్షల 90 వేల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వివరాలు 2లో..

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** పాల్వంచ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనగర్ కాలనీ నెహ్రూ నగర్ శివనగర్ పేట చెరువు శ్రీనివాస్ కాలనీ అయ్యప్ప నగర్ ప్రాంతాలలో రూ 1 కోటి 95 లక్షల 90 వేల నిధులతో సీసీ రోడ్లు సిసి డ్రైన్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ ప్రతి బస్తీలో రోడ్లు డ్రైన్ ల నిర్మాణ పనులు పై పూర్తిస్థాయిలో దృష్టి సారించి నిధులు వెచ్చిస్తున్నట్లు తెలిపారు.రహదారులు త్రాగునీరు విద్యుత్ సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపించి తీరుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నామని ఒక్కొక్కటిగా ప్రతి పనిని పూర్తి చేసి తీరుతామని తెలిపారు. పాల్వంచ కొత్తగూడెం మున్సిపాలిటీలు కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసుకున్నామని కార్పొరేషన్ ఏర్పాటుతో నగరాలకు దీటుగా పాల్వంచ మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తామని తెలిపారు.

## ధాన్యం సేకరణ

# పారదర్శకంగా నిర్వహించాలి



2లో

- 48 గంటలలో రైతుల ఖాతాలకు డబ్బులు జమ
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అవంతరాలు లేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ
- జిల్లాలో 34 వేల 300 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

## పశువుల అక్రమ రవాణా నియంత్రణకు

# జిల్లా ,రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు



- పశువుల రవాణా విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం సూర్య, బ్యూరో :** పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని జిల్లా, రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. శుక్రవారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..

2వ పేజీలో...

# చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు..

మొదటి పేజీ తరువాయి

రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్నీ బ్యాగ్ లు, టార్పాలిన్ కవర్లు అందుబాటు లో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. 2025, జనవరి 26 తర్వాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57,467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, మీసేవ కేంద్రాలు, ప్రజాపాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ధాన్యం పెండింగ్ లో ఉన్నదని, కొనుగోలు సజావుగా పూర్తి చేయాలని, మిల్లర్ల వద్ద తరుగు తీయకుండా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. రవాణా కాంట్రాక్టర్ లతో చర్చించి నిర్దేశించిన మేర వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రైస్ మిల్లుల వద్ద తరుగు లేకుండా చూడాలని అన్నారు. గన్ని బ్యాగులు సమస్య రాకుండా చూసుకోవాలని, రవాణా సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్ధంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే చిన్న, చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతిపై మీడియాకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియ జేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర క్రింద చెల్లించామని అన్నారు. గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, 2024-25 రబీలో 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యంనింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోక పోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక వసతులు కల్పనకు ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి



శనివారం పాల్వంచ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు నిర్వహించడానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రానున్నారని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధారా ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ కే సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, తెలుగుదేశం రాష్ట్ర నాయకులు కనకాల అనంత రాములు, సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, డీ సుధాకర్, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు శనగారపు శ్రీనివాసరావు, ఇట్టి వెంకట్రావు చెరుకూరి శేఖర్, మన్నెం వెంకన్న, వల్లపు యాకయ్య, గౌస్, ఎస్ ఏ రెహమాన్, కరీం, కోరే కృష్ణ, కొత్త సురేష్, బిక్కులాల్, బీవీ సత్యనారాయణ, జకరయ్య, వై ఎస్ గిరి, నిమ్మల రాంబాబు, ఆవుల సతీష్, భీమా నాయక్, కుర్రు రమేష్, గణేష్, ఆదినారాయణ, రాజేష్, కొండా వెంకన్న , బట్టు మురళి, పైడిపల్లి దుర్గా మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, రాందాస్, ఉపేందర్, పాల్వంచ సిఐ, ఎస్సై, ఎలక్ట్రికల్ ఏడిఈ , మిషన్ భగీరథ ఏడి, పట్టణ మండల ఆర్ఐలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా నియంత్రణకు

మొదటి పేజీ తరువాయి



24/7 నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా జిల్లా, రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో పనిచేస్తాయని, పశువులను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు,దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు. పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు మీడియా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా మతపెద్దలతో శాంతి సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రతా పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అక్రమ రవాణా నియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ చేస్తారని అన్నారు.

**సరిహద్దు చెక్ పోస్టులు**

పాలడుగు (వైరా) భస్వాపూరం క్రాస్ రోడ్డు (కొణిజర్ల )హనుమాన్ తండా (కల్లూరు )వెంకటగిరి క్రాస్ రోడ్డు (ఖమ్మం రూరల్) సుబ్లేడ్ క్రాస్ రోడ్డు (తిరుమలాయపాలెం ) పాలేరు సింగరేణిపల్లి ప్లాజా (కూసుమంచి )వల్లభి (ముదిగొండ )

# ధాన్యం సేకరణ పారదర్శకంగా నిర్వహించాలి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్ న్యూస్)–** కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ పారదర్శకంగా నిర్వహించి 48 గంటలలో రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుతో కలిసి వరి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం సేకరణ సాఫీగా చేపట్టాలన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తడిసిపోకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాలలో లోడింగ్ చేసి ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఇందుకు జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ఎలాంటి అవంతరాలకు తావులేకుండా సాఫీగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 34 వేల 300 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రైతుల ఖాతాలకు ఎప్పటికప్పుడు డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. దాన్యం ఎంత వచ్చినా ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. రానున్న పది రోజుల్లో జిల్లాలో మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయడానికి ప్రణాళిక లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అందరు మిల్లర్లు తోపాటు ఇతర జిల్లాలోని మిల్లర్లతో కూడా సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు డి. వేణుగోపాల్, విద్యచందన, పౌరసరఫరాల అధికారి రుక్మిణి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ త్రినాధ్ బాబు, వ్యవసాయశాఖ బాబురావు పాల్గొన్నారు.

# చుంచుపల్లి పాస్టర్స్ నూతన కమిటీ



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** చుంచుపల్లి మండల పాస్టర్స్ నూతన కమిటీని శుక్ర వారం ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ గా పాస్టర్ థామస్, వైస్ ప్రెసిడెంట్ గా పాస్టర్ రవి విక్టర్ పాల్,సెక్రటరీ గా పాస్టర్ ప్రశాంత్ దాస్ బెనర్జీ, జాయింట్ సెక్రటరీ గా పాస్టర్ ఇమ్మానుయేల్, ట్రేసరార్‌గా పాస్టర్ యోహాను, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాస్టర్ యాదాల శామ్యూల్, జాయింట్ ట్రసరార్‌గా పాస్టర్ దేవిడ్ పాల్ ను ఎన్నుకున్నారు. అదేవిధంగా సలహాదారులు యేసు రత్నం,రాజు శర్మ ను ఎన్నుకున్నారు.

# దేశవ్యాప్త సమ్మె వాయిదా

## టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబు షావలి






**ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల 20న జరగవలసిన జాతీయ సమ్మె జులై 9 కి మార్పు చేయడం జరిగిందని టీయుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎల్లన్న స్మారక భవన్ లో టియుసిఐ ఇల్లందు ఏరియా అనుబంధ సంఘాల కమిటీ సమావేశం పాయం వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ఇండియా, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు జరగవలసిన సార్వత్రిక సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తూ జాతీయ కార్మిక సంఘాలు మార్పు చేయడం జరిగిందని ఈ మార్పును కార్మిక వర్గం అర్థం చేసుకొని జులై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని కోరారు.ఈ సమావేశంలో ఏరియా కమిటీ నాయకులు కూనూరి వీరన్న, సీతారాములు, రఘు నరేష్, కుమార్, మహేష్, బోయపొత్తుల వెంకన్న రఫీ రాజమ్మ మోటం సంపత్ చంద్రమౌళి సదా తోకల రవి సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ పరిస్థితుల నేపథ్యంలో సార్వత్రిక సమ్మె వాయిదా - సీఐటీయు




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల 20 న జరగవలసిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను దేశ పరిస్థితుల నేపథ్యంలో జూలై 9కి వాయిదా వేసిన నట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి తెలిపారు.దేశ వ్యాప్తంగా ఉన్న జాతీయ కార్మిక సంఘాలు ఫెడరేషన్లు అసోసియేషన్ లు డిల్లీలో సమావేశమై పెహెల్గవ్ ఉగ్ర దాడి భారత్ పాక్ యుద్ధ వాతావరణం ఏర్పడి దేశం మొత్తం లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా దేశ వ్యాప్తంగా జరగవలసిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జూలై 9కి వాయిదా వేసినట్లు ఆ అంశాన్ని తేలడానికి అన్ని కార్మిక రంగాల సమావేశాలు ఏర్పాటుచేసి సమ్మె వాయిదా అంశాలు వివరిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈనెల 20న ర్యాలీలు,సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. సమ్మె ప్రచారం లో తిరిగిన కార్యకర్తలకు, సభ్యులకు, సహకరించిన అధికారులకు, యజమానులకు, కార్మికులకు, మద్దతును ఇచ్చిన రైతు వ్యవసాయ కూలీలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఆర్టీసీ ఇల్లందు డిపో కమిటీ సమావేశం డిపో అధ్యక్షులు ఐ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శి జే ఉపేంద్ర చారి అంజన్న, నాగరాజు తాళ్లూరి కృష్ణ , ఏ ఉమాదేవి, పీ లక్ష్మణ్ రావు, కే కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి ఐసిడిఎస్‌లో అక్రమ వసూళ్లు??

## అంగన్ వాడి టీచర్ కలెక్టర్ కు ఫిర్యాదు

## సిడిపిఓ ,సూపర్వైజర్లు టీచర్లను బెదిరిస్తున్న వైనం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** టేకులపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టుఅధికారి.కె.మంగాతారా, సూపర్వైజర్లు అంగన్ వాడి టీచర్ల దగ్గర డబ్బులు అక్రమంగా ఇప్పటి వరకు రూ 7,98,000లు వసూళ్లు చేస్తున్నట్లు శుక్రవారం మండల కేంద్రమైన టేకులపల్లి లో పనిచేస్తున్న అంగన్ వాడి టీచర్ కుంజ.భద్రమ్మ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. టీ చర్ నవతెలంగాణ తో మాట్లాడారు. టేకులపల్లి గ్రామంలోని టేకులపల్లి-2 అంగన్వాడి కేంద్రంలో టీచర్ గా పనిచేస్తున్నానని, 23-03-2025 వతేదిన మా వక్తిగత ఖాతాలో సెంట్రల్ గవర్నమెంట్ పోషణ్ అభియాన్ 2.0 లో భాగంగా ప్రోగ్రామ్స్ చేసినందుకుగాను రూ 6000లు, అంగన్వాడి కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించినందుకు గాను రూ 6000లు, మొత్తం రూ 12000లు జమచేసినారు.ఈ డబ్బుల నుండి ప్రతిఒక్క సెంటర్ రూ 2000లు ఇవ్వాల్సిందిగా టీచర్లను ఒత్తడి చేసినారని, మీరు ఇవ్వని ఎడల సిడిపిఒ మేడం కె. మంగతారా , మిమ్మల్ని ఏమి చెయ్యాలో అది చేస్తానని, చెప్పమన్నారని, సూపర్వైజర్లు కె.అనురాధ హెచ్చరించడం జరిగిందని తెలిపారు. అందువలన భయబ్రాంతులకు గురైన , మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి టీచర్లు మొత్తం 228 మంది రూ 2000 లు చొప్పున రూ 4,56,000 లు సూపర్వైజర్లు ద్వారాసిడిపిఒకు ఇవ్వడం జరిగిందన్నారు.అదేవిధంగా గతంలో కూడా, ఆనగా మే-2023 సంవత్సరంలో రూ 500లు చొప్పున, 228 సెంటర్ల నుండి రూ 1,14,000లు వసూలు చేశారన్నారు. ఆలాగే మే-2024 వ సంవత్సరంలో రూ 1000లు చొప్పున 228 సెంటర్ల నుండి రూ 2,28,000 వసూలు చేసారని తెలిపారు. డబ్బులు ఇవ్వకపోతే మీరు అంగన్వాడీ సెంటర్స్ ఎలా నడుపుతారో చుస్తానంటూ. బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదేవిధంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆఫీస్ నుండి సొంత భవనాలు ఉన్నవారికి, ప్రైమరీ స్కూల్స్ అనుభందంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు, ఎలక్ట్రిషన్ వర్క్ చేయించుట కొరకు ది: 12 -05 -2025 న ఆంగన్వాడీ టీచర్ వక్తిగత ఖాతాలో రూ 7,165 మొదటి విడత గా జమ చేశారని, ఈ డబ్బులు డ్రా చేసి మాకు ఇవ్వండి. ఈ డబ్బులకు మీకు ఎటువంటి సంబంధం లేదని, ఈ డబ్బులను బలవంతంగా ఫోన్ పే చేయించుకున్నారని అన్నారు. మేము ఏమి చేసిన చూస్తూ ఉండండి ఆని బెదిరిస్తున్నారని, సంబంధిత సిడిపిఓ, సూపర్వైజర్లు పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, తమనుండి తీసుకున్న సొమ్మును తిరిగి వాపస్ ఇప్పించాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. టేకులపల్లి ఐసిడిఎస్ సిడిపి ఓ .మంగతారాను ఫోన్ ద్వారానవ తెలంగాణ వివరణ కోరగా. అంగన్వాడి టీచర్ల దగ్గర ఎలాంటి వసూలు చేయలేదని, చేసిన ఆరోపణల అవాస్తవమని తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి



**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)-** పరిసరాల పరిశుభ్రత పాటించి దోమలను నివారించాలని వినాయకపురం ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రామ్‌దాస్ పేర్కొన్నారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం అశ్వారావుపేటలో శు క్రవారం డెంగీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ర్యాలీలో ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా అనేక మంది ప్రజలు డెంగీ వ్యాధి బారిన పడి చాలా రకాల ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. అందువల్ల ముందస్తుగా డెంగీపై ప్రజలకు అవగాహన కొరకు ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ప్రతీ ఇంట్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని, ప్రతీ మంగళ శుక్ర వారాల్లో డ్రైడే పాటించాలని, దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎటువంటి అనారోగ్యం వచ్చిన ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారిని సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌యుఓ వెంకటేశ్వరరావు, డిపిఎంఓ మోహన్, హెచ్‌వి దుర్గమ్మ, బేబీ, ఎఎన్ఎంలు, హెచ్ఎలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యోగ...ధ్యానం వల్ల మానసిక ప్రశాంతత

## డీఎస్పీ అబ్దుల్ రహమాన్






**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రతి రోజూ యోగా, ధ్యానం నిత్యం సాధన చేస్తే మానసిక ప్రశాంతతతో పాటు దైనందిన కార్యక్ర మాలలో ఉత్సాహంగా, చురుకుగా పాల్గొన వచ్చని కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్ అన్నారు. శుక్రవారం హేమచంద్రా పురంలోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పోలీస్ అధికారు లు, సిబ్బందికి యోగా తరగతులను నిర్వహిం చారు. ఈ తరగతులలో కొత్తగూడెం సబ్ డివిజన్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది, ఆర్మడ్ రిజర్వు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నిత్యం విధులలో నిమగ్నమై ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీస్ శాఖలోని అధికారులు, సిబ్బంది శారీరక దృఢత్వంతో పాటు, మానసికంగా కూడా దృఢంగా ఉండే విధంగా చేయడంలో భాగంగానే యోగా తరగతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ తరగతుల ఆవశ్యకత తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివప్రసాద్, ఆర్ఐలు లాల్ బాబు, సిబ్బంది హాజరయ్యారు.

# ఆసుపాకలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం





**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–** వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ఆసుపాక గ్రామంలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట శాస్త్రవేత్తలు స్రవంతి, శ్రీలతలు రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. యూరియా అధిక మోతాదులో వాడకూడదని దాని వలన సాగు ఖర్చు పెరగటమే కాకుండా భూమిలో ఉన్న సూక్ష్మ జీవుల సంఖ్య కూడా తగ్గిపోతుంని తెలిపారు. అలాగే అవసరం మేరకు రసాయనాలను వినియోగించి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. అన్నదాతలు సుస్థిర ఆదాయాన్ని పొందటానికి పంటమార్పిడిని అవలంభించాలని, అలాగే సమగ్ర సశ్యరక్షణ చర్యలు చేపట్టి పురుగు మందుల వాడకం తగ్గించాలని లేని పక్షంలో పురుగుమందుల అవశేషాలు ఆహారాన్ని విషతుల్యం చేసి మానవాళి ఆరోగ్యాన్ని షినింప చేస్తుందని అన్నారు. నీటికుంటలు, ఇంకుడు గుంతలు నిర్మించుకొని నీటి విలువ సమ్మర్థాన్ని పెంచుకోవాలని, చెట్లను పెంచుకోని వాతావరణ కాలుష్యాన్ని, నెల కోతను తగ్గించుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శివరామ ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు రవీంద్ర రావు, సతీష్, పశువుల డాక్టర్ స్వప్న, పంచాయతీ సెక్రటరీ మోతిలాల్, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు పంటలపై అవగాహన సదస్సు



**టేకులపల్లి సూర్య (మేజర్న్యూస్) –** మండలపరిధిలోని బేతంపూడి గ్రామ పంచాయతీలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతలకు పంటలపై అవగాహన సదస్సు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎన్.అన్నపూర్ణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు డాక్టర్ నవీన్ కుమార్, శ్రీనివాసరావు, ఇల్లెందు ఏడీఏ లాల్ చందు లుమాట్లాడారు. రైతులు లోతు దుక్కులు దున్నడం వల్ల కీటకాలు నశిస్తాయని తెలిపారు. పంటలు వేశాక అధిక యూరియా వాడకం వల్ల, చీడపీడలు పెరిగి రైతులకు ఎక్కువ ఖర్చు వస్తుందని, యూరియా వాడకం తగ్గించాలన్నారు.అలాగే తొలకరిలో పచ్చిరొట్టె సాగు చేసి కలియ దున్నడం వల్ల, పంటలో కార్బన్ శాతం పెరిగి ,భూమి ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. వాణిజ్య పంటలైన పత్తి, మిర్చి, మొక్కజొన్న బదులు అపరాల పంటలైన పెసర, మినుము, కంది సాగుతో భూసారం పెరుగుతుందన్నారు.ఆయిల్‌పామ్, మునగ, వెదురు సాగు వల్ల రైతులు మంచి లాభాలు సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ అన్నపూర్ణ, ఏఈఓలు శ్రావణి, ప్రవీణ్, రమేశ్, భాగ్యశ్రీ, రైతులు పాల్గొన్నారు.

# రహదారికి ఇరువైపులాఉన్న చెత్తను శుభ్రం చేసిన మందలపల్లి యువకులు..



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** మందలపల్లి నుండి అచ్చుతాపురం వెళ్లే ప్రధాన జాతీయ రహదారిలో ఇరువైపులా అతిగా పిచ్చి రొట్ట పెరిగి వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం తెలుసుకొని మందలపల్లి గ్రామ యువకులు శుక్రవారం పారిశుద్ధ్యనికి నడుం బిగించారు.ఈ సందర్భంగా రహదారికి ఇరువైపులా అడ్డంగా ఉన్న చెత్తను జెసిబి తో తొలగించి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేశారు. ఈ క్రమంలోనే అతిగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న రహదారిలో వారి వంతు ప్రయత్నం చేసి రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశలో వారి వంతు ప్రయత్నం చేయటం పట్ల పారిశుద్ధ్యనికి నడుం బిగించిన యువకులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మందలపల్లి మసీదు కమిటీ అధ్యక్షులు అజీమ్, జెసిబి సోము, పాలడుగుల అబ్బులు, మోరంపూడి భాను, కొండ్రముచ్చు నాగరాజు, అడపా చంటి,షేక్ జాన్ పాషా, తదితరులు ఉన్నారు.

# గుడిపాడు గ్రామ సమస్యలను పరిష్కరించాలి

### ఎమ్మెల్యే కూనంనేని కోరిన అరేం ప్రశాంత్



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలం పేటచెరువు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుని జిఎస్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్ కలిసి గుడిపాడు గ్రామం సమస్యలు వివరించారు.దీనిలో భాగంగా దమ్మపేట సెంటర్ టు శ్రీనివాస్ కాలనీ మొర్రేడు బ్రిడ్జి గుడిపాడు అక్కడక్కడ గుంతల ఏర్పడింది రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా గుడిపాడు డ్రైనేజ్ వ్యవస్థ, రోడ్ల సౌకర్యం, వీధిలైట్స్, మిషన్ భగీరథ పైపుల లీకేజ్, నూతన సిసి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే ప్రణాళిక రచించి అన్ని సమస్యలు పరిష్కారం చూపుతానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ సుజాత, ఎమ్మార్వో ,సిపిఐ జిల్లా నాయకులు షాబీర్ పాషా, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

### ప్రజలు ఇండ్ల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డా:వెంకటేశ్వర్లు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు, వైద్య సిబ్బంది శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నుంచి ప్రధాన రహదారిపై డెంగు నివారణ చేపట్టాలని నినాదం చేస్తూ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండల ప్రజలు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశం, మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు ఉండే అవకాశం ఉంటుందని, దోమలు కుట్టడం వల్ల విషపూరితమైన డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఇళ్ల సమీపంలో మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్వి, సిహెచ్ఓ రామకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి : డీఎస్పీ ఎన్ చంద్రభాను



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** శాంతియుత వాతావరణంలో పండుగలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్రభాను అన్నారు.జూన్ 7వ తేదీన జరగబోయే బక్రీద్ పండుగ సందర్భంగా గురువారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో మతపెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు.పండుగ ఏ మతానిది అయిన సామరస్యత చాలా మంచి సంబంధాలను పెంపొందిస్తుందన్నారు. జూన్ నెల జరగబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా మత పెద్దలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, ఎవరైనా గొడవలు సృష్టించేలా వ్యవహరిస్తే వెంటనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ తాటిపాముల సురేష్ , టేకులపల్లి, బోడు ఎస్సైలు ఎ.రాజేందర్ పి. శ్రీకాంత్, మత పెద్దలు, పలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన సయ్యద్ గౌస్



దంపతులను ఘనంగా సన్మానించిన సింగరేణి యాజమాన్యం

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలో 32 సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేస్తూ సంస్థ మనుగడ లక్ష్యంగా తన వంతు బాధ్యతగా విధులు నిర్వహించిన సీనియర్ సెక్యూరిటీ అధికారి సయ్యద్ గౌస్ దంపతులను సింగరేణి యాజమాన్యం కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీఎం సెక్రటరీ లక్ష్మినారాయణ హాజరై పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రిటైర్డ్ సెక్యూరిటీ ఆఫీసర్ సయ్యద్ గౌస్ మాట్లాడుతూ సంస్థలో ఏళ్ల తరబడిగా పనిచేస్తున్న తన పట్ల అధికారులు చూపించిన ఆదరణను అదేవిధంగా తోడ్పాటును ఎన్నడు మరువలేనని తన వంతు బాధ్యతగా సంస్థకి సేవ చేయడం తనకి గర్వంగా ఉందని ఆయన తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జీఎం మాట్లాడుతూ సంస్థ, తాము సమానం అనుకుంటూ ప్రతి ఒక్క కార్మికుడు నిరంతరం అంకితభావంతో పని చేస్తుంటారన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సంతోషంగా గడపాలని, ఎల్లవేళలా సంస్థ ప్రతి కార్మికుడికి తోడ్పాటునందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఎస్ఓటు జీఎం వేణుమాధవ్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకిర్ హుస్సేన్, జూనియర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి, జిమ్మెదార్స్, యాక్టింగ్ జిమ్మీదార్స్, సీనియర్ సెక్యూరిటీ గార్డ్స్, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్, వారి కుటుంబ సభ్యులు, తోటి కార్మికులు పాల్గొన్నారు.

# గురుకుల జూనియర్ కళాశాల స్పాట్ కౌన్సిలింగ్ విజయవంతం





### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలం,సూర్య (మేజర్‌న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో గల గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలలో 2025-26 విద్యా సంవత్సరానికి బాలికల ప్రవేశము కొరకు గురుకుల జూనియర్ కళాశాల, భద్రాచలంలో నిర్వహించిన స్పాట్ కౌన్సిలింగ్ విజయవంతంగా ముగిసినదని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పేర్కొన్నారు. శుక్రవారం భద్రాచలం పట్టణంలోని గురుకుల జూనియర్ కళాశాలలో బాలికలకు నిర్వహించిన ఇంటర్మీడియట్ బాలికల సీట్ల భర్తీ కౌన్సిలింగ్ శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి బాలికలు ఈ స్పాట్ కౌన్సిలింగ్లో వివిధ కోర్సులకు దరఖాస్తులు చేసుకోగా వారిని కౌన్సిలింగ్, స్పాట్ అడ్మిషన్లు నిర్వహించి మెరిట్ ప్రకారము విద్యార్థినిలు కోరుకున్న కళాశాలలకు భర్తీ చేయడం జరిగిందని, మొత్తం 737 సీట్లకు గాను 737 సీట్లు 100% తో భర్తీ చేయబడ్డాయని ఆయన అన్నారు.ఈ స్పాట్ కౌన్సిలింగ్లో ప్రాంతీయ సమన్వయ ఖమ్మం రిజియన్ అధికారిణి బి. అరుణకుమారి, ఏ,పద్మావతి, ప్రిన్సిపాల్, టీజీ టిడబ్ల్యుఆర్ ఐసి -సిఓఏ (జి), భద్రాచలం, ఎన్ .చైతన్య, ప్రిన్సిపాల్, టీజీ టిడబ్ల్యుయూ ఆర్ఐసి (జి), అన్నపురెడ్డి పల్లి కమిటీ సభ్యులతో పాటు వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్ నాగేంద్రమ్మ, కొత్తగూడెం వి రాణి, మణుగూరు, కే.మాధవి, టి. సంధ్యరాణి, సూదిమళ్ళ, మాధవిలత, వైరా, కే పుల్లమ్మ, అంకంపాలెం, గురుకులం కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు శుక్రవారం అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, భూక్యా గిరిప్రసాద్, చెవుగాని పాపారావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం బస్టాండ్‌లో ప్రయాణికుల మర్యాద దినోత్సవం

### క్యూఆర్ కోడ్ కీచైన్లను ప్రయాణికులకు అందజేసిన డిఎం





**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–** ప్రయాణికుల మర్యాద దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం బస్టాండ్ లో ప్రయాణికులకు, ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నందుకు ప్రయాణికులకు డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ పూలు అందించి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా క్యూఆర్ కోడ్ కలిగిన కీచైన్లను ప్రయాణికులకు అందించి, ఆర్టీసీ సేవల గురించి తెలిపే స్కాన్‌ను వినియోగించుకొని ఆర్టీసీ సేవలను పొందాలని కోరారు. క్యూఆర్ కోడ్ కలిగిన కీ చైన్లతో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం, గమ్యం యాప్ బస్సుల టైమింగ్స్, తదితర సమాచారాన్ని తెలుసుకోవచ్చునని ప్రయాణికులకు వివరించారు. అదే విధంగా ప్రజలు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి సంస్థ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్లు వై.ఎన్.రావు జాకబ్,రాములు, రాంబాబు, కండక్టర్, డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి అయాన్‌కు ఆపన్న హస్తం

**- గుండె వైద్యానికి వైద్య, ఆర్థిక చేయూత**

**-రూ.1 లక్షలు అందించిన చలసాని ఝాన్సీరాణి**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్......**
గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మూడేళ్ల చిన్నారికి వైద్య, ఆర్థిక చేయూతనందించి మానవత్వాన్ని చాటారు మనసున్న మనుషులు. వివరాల్లోకి వెళితే ఖమ్మం ముస్తఫా నగర్ లో హెూం గార్డుగా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ రఫీకి ఒక కుమార్తె , కుమారుడు సంతానం. కుమారుడు మహ్మద్ అయాన్ కు చిన్ననాటి నుంచి గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. వయస్సు పెరిగిన తర్వాత గుండెకు శస్త్రచికిత్స చేయాల్సి వస్తుందని డాక్టర్లు తెలిపారు. అయాన్ ప్రస్తుతం మూడేళ్ల వయస్సుకు వచ్చాడు. అతనికి శస్త్రచికిత్స అత్యవసరమని హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. అందుకు గాను రూ.4 లక్షల వరకు వైద్య ఖర్చు అవుతుందని తెలిపారు. హెూం గార్డుగా విధులు నిర్వర్తించే రఫీ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటం తో దాతల సాయం కోరాడు. ప్రముఖ న్యూస్ ఛానల్ లో పని చేస్తున్న ఖదీర్ హెూంగార్డు పరిస్థితిని తెలుసుకొని ఖదీర్ కు ఆప్తమిత్రులైన చిన్న పిల్లల వైద్యులు డా. కూరపాటి ప్రదీప్ కుమార్ , డా. కేవి కృష్ణారావు ను సంప్రదించాడు. డా. కేవి కృష్ణ రావు హైదరాబాద్ లోని వైద్యులతో మాట్లాడి ఫీజు , ట్రీట్మెంట్ విషయంలో చొరవ తీసుకున్నారు. డా. కూరపాటి ప్రదీప్ కుమార్ కు కుటుంబ సంబంధాలు కలిగిన చలసాని ఝాన్సీ కుమార్తె -అల్లుడు వంశీ - సుప్రజల ద్వారా చిరంజీవి అయాన్ కు జరిగిన గుండె శస్త్ర చికిత్సకు లక్ష రూపాయల సాయం అందించి చిన్నారి అయాన్ ను ఆదుకున్నారు. మనిషి మనిషికి సహాయ పడాలని పెనుబల్లి మండలం విఎం బంజర్ గ్రామానికి చెందిన చలసాని ఝాన్సీ రాణి అన్నారు. మానవ జాతి పరస్పరం సహాయ సహకారాలు అందించుకో వాలని కోరారు. వైద్యులు , జర్నలిస్టు సమక్షంలో లక్ష రూపాయల నగదును మహ్మద్ అయాన్ తండ్రి మహ్మద్ రఫీకి అందించారు. ఈ కార్యక్రమంలో డా. కూరపాటి ప్రదీప్ కుమార్ , డా. కేవి కృష్ణారావు , జర్నలిస్ట్ ఖదీర్ , చలసాని ఝాన్సీ రాణి , మంగా తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక పరిస్థితి బాగోలేదంటూ అందాల పోటీలా...



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
ఆర్థిక పరిస్థితి భాగలేదంటూ అందాల పోటీలా అని సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి ప్రశ్నించారు. ఆర్థిక పరిస్థితి బాగలేదని ప్రజల కిచ్చిన హామీలు పక్కన పెడుతున్న సీఎం రేవంతర్ రెడ్డి అందాల పోటీలు అవసరంగా కనిపిస్తున్నాయని సిపిఎం డివిజన కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి విమర్శించారు. శుక్రవారం చలమల సూర్యనారాయణ భవనంలో పోట్రు రాజారావు ఆధ్యక్షతన జరిగిన సమావేశంలో శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పెట్టుబడిదారులు తమ స్వలాభం కోసం మహిళలను ఆట వస్తువులుగా తమ వాణిజ్య ప్రకటనలో చూపుతున్నార్నారు. దానికి ప్రభుత్వం మద్దతు ఇచ్చి హైదరాబాద్‌ను వేదిక చేయటం విచారకరమన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు మాట్లాడుతూ తెలంగాణ మహిళ వీరోచిపోరాటం, త్యాగచరిత్ర కు నిదర్శమన్నారు. అలాంటి రాష్ట్రం ను ఆందాల పోటీల పేరుతో అసభ్య ప్రదర్శనలకు నిలయంగా చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు మండల కమిటీ సభ్యులు చెమట విశ్వనాథం, తడికమల చిరంజీవి, మిట్టపల్లి నాగమణి, కండే సత్యం, చిలక రామచంద్రు తదితరులు పాల్గొన్నారు

## చెరువును ఆక్రమించారంటు పిర్యాదు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
చెరువు లోతట్టున ఉన్న భూమిని కొంతమంది ఆక్రమించారంటు రైతులు తహసీల్దార్ కు పిర్యాదు చేశారు. పెనుబల్లి మండలం చౌడారం గ్రామం లో ఉన్న రేగుల కుంట చెరువు అక్రమణకు గురి అవ్వడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గి వర్షాకాలం లో చెరువు అలుగు నుండి నీరు వృధాగా పోతుందని రైతులు ఫిర్యాదు చేశారు. చెరువును ఆక్రమించిన వారు ఉపాధి హామీ పనులు జరగకుండా అడ్డుకుంటున్నారని దాని వల్ల చెరువు కట్ట పక్కనే పనులు చేయడం వల్ల కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని ఇరిగేషన్ అధికారులు కూడా పట్టించుకోవడం లేదని వెంటనే చర్యలు తీసుకుని న్యాయం చేయాలనీ తహసీల్దార్ రమేష్ కు రైతులు పిర్యాదు చేశారు.

## ఆత్మహత్య చేస్తున్న విద్యార్థిని



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
కలుపు మందు తాగి బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామంలో శు క్రవారం చోటు చేసుకుంది. బంధువులు, పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. సత్తు పల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన చీకటి దీప్తి (28) గంగారం గ్రామంలో స్థానిక సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ చదువుతుంది. ఈనెల 14 వ తారీఖున బుధవారం తల్లిదండ్రులు మందలించారని మనస్థాపంతో ఇంటి ఆవరణలో ఉన్న కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు గమనించి సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు నిమిత్తం ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున చీకటి దీప్తి మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. ఈ సంఘటన పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## త్రుటిలో తప్పిన ఘోర ప్రమాదం

**- ప్రైవేట్ బస్సును ఢీకొన్న లారీ.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
లారీని ఓవర్టేక్ చేస్తూ ఎదురుగా వస్తున్న ప్రైవేట్ బస్ ను బలంగా మరో లారీ ఢీ కొట్టింది. ఈ సంఘటన సత్తుపల్లి పట్టణ శివారు లో కిష్టారం సింగరేణి కార్యాలయం సమీపంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి రాజమండ్రి వైపు వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ను సత్తుపల్లి పట్టణ శివారులోని కిష్టారం ఓసీ కార్యాలయ సమీపంలో రాజమండ్రి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ ముందు వెళుతున్న లారీని ఓవర్టేక్ చేస్తూ ఎదురుగా వస్తున్న బస్ ను బలంగా ఢీకొట్టడంతో బస్ డ్రైవర్ కు , ఇద్దరు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉండగా ముగ్గురికి గాయాలు కావడంతో ప్రయాణికులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. లారీని ఓవర్ టెక్ చేస్తూ బస్ ను ఢీ కొట్టిన లారీ డ్రైవర్ పరారీ లో ఉన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను వెంటనే సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సంఘటన పై సత్తుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ఎమ్మెల్యే మట్టా

**- ఇరిగేషన్ శాఖ అధికారులుతో సమావేశం అయినా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక క్యాంప్ కార్యాలయం లో శుక్రవారం ఇరిగేషన్ శాఖ అధికారులు తో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి సమావేశం నిర్వహించినారు.ఈ సమావేశం మొన్న పార్లమెంటు సమావేశాల్లో సీతారామ ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూటరీ లో రైతులు తమ భూములను కోల్పోకుండా ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ సీతారామా ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజ్ 6 కింద మొత్తం 35 డిస్ట్రిబ్యూటరీ ఛానల్స్ వున్నాయి అని దీనికి మొత్తం 758 ఎకరాలు భూమి అవసరం ఉంటుంది అని కానీ సత్తుపల్లి ప్రాంతం లో ఎన్టీఆర్ కెనాల్ వుంది. వీటి కింద కట్టుకాలువలు, ఓల్డ్ డిస్ట్రిబ్యూటరీ ఛానల్స్ వున్నాయి అని కానీ రైతులు ఆనాడు ఎన్టీఆర్ కెనాల్ కోసం, గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం భూములు అందించారు అని మళ్ళీ ఇప్పుడు రైతులు తిరిగి మరల భూములు ఇవ్వకుండా పాత డిస్ట్రిబ్యూటర్ లను, ఓల్డ్ ఛానల్స్ ను రిపేర్ లు చేసి రైతుల పంట పొలాలకు నీరు అందించాలని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వం కు 200 కోట్లు వరకు మిగులుతుంది అని అసెంబ్లీ సమావేశం లో ప్రభుత్వం కు వివరించినారు. ఈ సమస్య పై తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి కి మరియు రాష్ట్ర మంత్రివర్యులు బట్టి కి, తుమ్మల కి, పొంగులేటి కి సంబంధిత అధికారులకు వినతి పత్రం అందించి, సమస్య ను వివరించారు.దానికి గాను రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, పూర్తి సమాచారం, వివరాలు కోసం ఆదేశం ఇచ్చింది కావునా శుక్రవారం నాడు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబు , వాసంతి ఎస్ ఈ ,శ్రీనివాస్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,మరియన్న డూప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు ఇరిగేషన్ అధికారులు సమావేశం అయ్యారు.ఎమ్మెల్యే రాగమయి ఆదేశాల తో ఎన్టీఆర్ కెనాల్, ఛానల్స్, డిస్ట్రిబ్యూటర్ లు,గ్రామాల్లో నేరుగా నీటి కాలువ పరిస్థితులు పరిశీలించటం జరిగింది.ఈ సమావేశం లో ప్రాజెక్ట్ కెనాల్, డిస్ట్రిబ్యూటర్ ఛానల్స్ మరియు నీటి కాలువలు మరియు రైతుల పంట పొలాలకు నీరు అందించే కార్యక్రమం గురించి అధికారులు ఎమ్మెల్యే రాగమయి తో చర్చించడం జరిగింది.

# రోడ్డు ప్రమాదాల కేరాఫ్‌గా మసీదు రోడ్డు యూటర్న్

**- స్కూటీని ఢీకొట్టిన కారు., - గతంలో అనేక ప్రమాదాలు**

**- ప్రాణాలు పోతున్న పట్టించుకోని అదికారులు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





పెనుబల్లి మండలం కేంద్రంలోని మజీద్ సమీపంలో నేషనల్ హైవే పై రోడ్డు ప్రమాదం జరిగింది..మజీద్ సమీపంలో యూ టర్న్ తీసుకుంట ఎన్న స్కూటీ అతి వేగంగా కారు ఢీ కొట్టటంతో స్కూటి పై ఉన్న లింగగూడెం గ్రామానికి చెందిన కొలికపోగు వెంకటేశ్వరరావు కు తల భాగంలో తీవ్ర గాయాలు అయ్యాయి..స్థానికులు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు...ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన విధానాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు...గతంలో కూడా ఇదే ప్రదేశంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయి..గత నెలలో తోమ్మిదవ తరగతి చదువుతున్న విధ్యార్థి సైకిల్ పై వెళ్తుండగా లారీ ఢీ కొట్టటంతో మృతి చెందిన ఘటనలు చోటు చేసుకున్నాయి.. ఈ ప్రాంతంలో జరిగిన ప్రమాదాల్లో కాళ్లు చేతులు విరిగిన ఘటనలు అనేకం సంభవిఒచాయి. ఇన్ని ప్రమాదాలు జరుగుతున్న ఈ ప్రదేశంలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టడం లేదని అధికారులు ఎవ్వరూ పట్టించుకోవటం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..ఇప్పటికైనా యూ టర్న్ వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని స్థానికులు కొరుతున్నారు.

# చల్లా కృష్ణ ఇంట ఉప్పలమ్మ వేడుక

**- హాజరైన తుంబూరు దయాకర్ రెడ్డి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కాంగ్రెస్ పార్టీ 59వ డివిజన్ (దానవాయి గూడెం) సీనియర్ నాయకులు చల్లా కృష్ణ ఇంట్లో ఉప్పలమ్మ వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హజరయ్యారు. అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చల్లా కృష్ణ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీలు, పీఎంపీలు ప్రథమ చికిత్సకే పరిమితం

**- నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తే చర్యలు**

**-జిల్లా వైద్యాధికారి డా. బానోత్ కళావతి**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీలు, పీఎంపీలు వైద్యం చేస్తే వారిపై చట్టపరిమైన కఠిన చర్యలు తప్పవని డిఎంహెచ్వో డా. బానోత్. కళావతి హెచ్చరించారు. శుక్రవారం ఆమె బోనకల్ లోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం స్థానిక మండల వైద్యురాలు డా. వేముల స్రవంతి, సిబ్బందితో కలిసి స్థానిక ఓ ఆర్ఎంపి వైద్యుని మెడికల్ షాపును, ప్రాక్టీస్ చేస్తున్న గదిని పరిశీలించి క్లినిక్ రూమ్ ను సీజ్ చేయడం జరిగింది. మెడికల్ షాప్ లోని సంబంధిత సర్టిఫికెట్లను పరిశీలించి నిబంధన ప్రకారం డ్రగ్ ఇన్స్పెక్టర్ విచారణ అనంతరం శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. అనంతరం స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్యాధికారి డా. కళావతి విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి ఎవరైనా వైద్య సేవలు అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు ప్రజలందరూ స్థానిక మండల ఆరోగ్య కేంద్రంతో పాటు గ్రామాల్లోని హెల్త్ సబ్ సెంటర్ల లో వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఎం ఓ సాంబశివరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ లు దానయ్య , స్వర్ణ మార్త, నర్సింగ్ ఆఫీసర్లు ఉదయ శ్రీ, అనుష, ఫార్మసీ ఆఫీసర్ రాధ లత ఎఎన్ఎం లు సరస్వతి, సరోజ, కృష్ణ వేణి, ఎల్టీ యాకూబ్, నాగరాజు పాల్గొన్నారు.

# గుండె జబ్బుతో బాధపడుతున్న బాలునికి రూ 30000 లు చెక్కు అందజేత




**వైరాసూర్యమేజర్ న్యూస్:-**
వైరా మండలం ఖానాపురం గ్రామానికి చెందిన చిన్నంగులూరి వెంకటేశ్వరి కొడుకు మురళి కొంతకాలంగా గుండె జబ్బుతో బాధపడుతున్నాడు గ్రామానికి చెందిన లయన్ షేక్ లాల్ అహ్మద్ చొరవతోఫాస్ట డిస్టిక్ గవర్నర్ లయన్స్ హార్ట్ అండ్ ఐ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ లయన్స్ హార్ట్ ట్రస్టు హైదరాబాద్ వారిని సంప్రదించి ట్రస్ట్ నుండి రూ 30000 వేల రూపాయలు చెక్కు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు గురువారం జరిగినకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ చెక్కును అందజేశారు కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఏడు నూతల బుచ్చిరామారావు చెరుకూరిశ్రీనివాసరావు షేక్ లాల్ అహ్మద్ మిట్టపల్లి నాగేశ్వరరావు( గోల్డ్) తదితరులు పాల్గొన్నారు.చిట్టి గుండెకు లయన్ లాల్ మహమ్మద్ భరోసా

# రదలపై ముందస్తు ప్రణాళిక

**- మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య**



**సూర్య ప్రతినిధి ఖమ్మం**
రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వరదల ప్రభావానికి లోనయ్యే ప్రాంతాల్లో ముంద స్తుగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య అధికారులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. గత సంవత్సరంలో వచ్చిన వరదల నేపథ్యంలో, దాని అనుభవాన్ని పరిశీలిస్తూ ఈసారి మరింత మెరుగైన విధంగా స్పందించే ప్రణాళిక రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా, గతంలో ఎఫెక్ట్ అయిన డివిజన్లు, వాటిలో నీటిమట్టం ఎంతవరకు చేరింది, ఎన్ని ఇల్లు ప్రభావితమయ్యాయి అనే వివరాలను అధికారులు సమీక్షించారు. వరద ముంపు ప్రాంతాలుగా గుర్తించిన ప్రతి డివిజన్‌కు ప్రత్యేకంగా ఇన్చార్జ్ ఆఫీసర్లను నియమించనున్నారు. ఆయా అధికారులపై బాధ్యతగా, తగిన జాగ్రత్తలు, ఏర్పాట్లు చేపట్టే విధంగా సమావేశంలో ఆదేశించారు.ప్రతి ఇన్చార్జ్ ఆఫీసర్‌తో పాటు, వార్డ్ ఆఫీసర్, సానిటరీ సూపర్వైజర్‌లను కలిపి ఒక బృందంగా ఏర్పరిచి, వారి పరిధిలోని ప్రతి గృహాన్ని సందర్శించి గతంలో ఎలా ప్రభావితమయ్యిందో వివరంగా డాక్యుమెంట్ చేయాలని ఆదేశించారు. వారానికి లోగా ఈ గ్రౌండ్ వర్క్ పూర్తి చేయాలని సూచించారు.అదేవిధంగా, వరదల సమయంలో ప్రజలను తాత్కాలికంగా ఆశ్రయించేందుకు అవసరమైన రిహాబిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో మంచినీటి సరఫరా, విద్యుత్, లైట్లు ,ఫ్యాన్లు, కూలర్ ఆరోగ్య పరిరక్షణ వంటి అన్ని వసతులు అందుబాటులో ఉంచాలని సూచించారు.

అత్యవసర సమయంలో ప్రజలతో సమన్వయం కోసం ప్రతి డివిజన్‌లో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, ఆ గ్రూపులో డివిజన్ కార్పొరేటర్ మరియు యువతను వాలంటీర్లుగా నియమించి, వారికీ సరైన శిక్షణ ఇచ్చి, ఫస్ట్ రెస్పాన్స్ టీంలా తయారుచేయాలని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజల అత్యవసర వస్తువులు, సర్టిఫికెట్లు తడవకుండా భద్రంగా తరలించేందుకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.అంతేగాక, రిహాబిలిటేషన్ సెంటర్ల సమాచారం ప్రజలకు ముందుగానే తెలియజేసి, వారు ఆ ప్రాంతానికి చేరుకున్న తరువాత నివాసానికి, ఆహారం, ఆరోగ్య సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.రిహాబిలిటేషన్ సెంటర్ల పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేకంగా సానిటరీ సూపర్వైజర్లు, హెవీ డ్రైవర్లు నియమించనున్నట్లు తెలిపారు. మొత్తం వ్యవస్థను ఆ డివిజన్ ఇన్చార్జ్ ఆఫీసర్ మరియు వార్డ్ ఆఫీసర్ పర్యవేక్షిస్తారని వివరించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఆ కంట్రోల్ రూమ్ పర్యవేక్షణకు ఒక ఇన్చార్జ్ ఆఫీస్ అని కూడా ఏర్పాటు చేయాలని ప్రతిక్షణం ప్రతి నిమిషం కంట్రోల్ రూమ్ లో ప్రతి ఫోన్ కాల్ కి రెస్పాండ్ అయ్యేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ %ు% టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# సంస్థాగత ఎన్నికలకు సిద్ధమవ్వండి

**- సిపిఐ నేతలు మహమ్మద్ మౌలానా, దండి సురేష్**

**- ఖమ్మం రూరల్ మండల సమితి సమావేశం**




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
రాబోవు సంస్థ గత ఎన్నికలకు సిపిఐ శ్రేణులు సిద్ధమవ్వాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా , సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండల సమితి సమావేశాన్ని వెన్నం భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత ఇటీవల మృతి చెందిన సిపిఐ సభ్యులు, నాయకులు, సానుభూతిపరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు... ఖమ్మం రూరల్ మండలంలో సిపిఐ పార్టీ బలీయమైన శక్తిగా ఉందన్నారు. దీనికి మరింత వన్నె తెచ్చేలా కార్యకర్తలు, నాయకులు నిబద్ధతతో పని చేయాలని సూచించారు. అలాగే మండల , గ్రామ శాఖ మహాసభల ఏర్పాటుపై చర్చించారు . బిజెపి చేస్తున్న మతతత్వ రాజకీయాలతో ప్రజలకు పెనుముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ స్వార్థ రాజకీయమే లక్ష్యంగా మత విద్వేషాలు రెచ్చగొడుతున్నట్లు ఆరోపించారు. ఈ వ్యవహారాలపై ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. అనంతరం కేబుల్ బ్రిడ్జి, రిటైనింగ్ వాల్, తాళ్ళేసి తండ వద్ద ఇండ్లు , భూములు నష్టపోతున్న బాధితులకు ప్రత్యాన్మయం, నష్టపరిహారం అందించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, అజ్మీరా రామ్మూర్తి నాయక్, సిద్ధినేని కర్ణ కుమార్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్, పగిళ్ల వీరభద్రం, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పెనుబల్లి మండల నూతన తాసిల్దార్ ఎ. రమేష్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండల తహసీల్దార్ గంటా ప్రతాప్ కొత్తగూడెం జిల్లాకు బదిలీ అయ్యారు. ప్రస్తుతం తాసిల్దార్ గంట ప్రతాప్ సెలవుల్లో ఉన్నారు. వారి స్థానంలో నూతన తహసీల్దార్ గా ఎ. రమేష్ శుక్రవారం భాధ్యతలను స్వీకరించారు. ఆయన కల్లూరు ఆర్డిఓ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ అధికారిగా బాధ్యతలు నిర్వర్తించిన రమేష్ బదిలీపై పెనుబల్లి మండల తహసీల్దార్ గా భాధ్యతలను నిర్వర్తించనున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్ కు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు రాజకీయ నాయకులు నూతన తహల్దార్ కి శుభాకాంక్షలు తెలిపారు.

# విశ్రాంత ఆర్మీ అధికారి రామకృష్ణకు ఘన నివాళులు..

## –ఆర్ పి వి సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ..




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** భారత దేశ రక్షణ కోసం దేశ సరిహద్దులో చూపిన తెగువ, పోరాటం ప్రతి ఆర్మీ జవానుకు ఆయన సేవలు ఆదర్శ. ప్రాయమని ఆయన మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు..విశ్రాంత ఆర్మీ హవాల్దార్ హెడ్ క్లర్క్ గా వ్యవహరిస్తూ.. ఖమ్మంలోని ఆయన నివాసంలో అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందగా రామకృష్ణ పార్థివదేహానికి సయ్యద్ సాదిక్ అలి పుష్పాంజలి సమర్పించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈసందర్భంగా సయ్యద్ సాదిక్ అలి మాట్లాడుతూ.. భారత దేశ రక్షణ కోసం ప్రత్యర్థి దేశాల సైనికులపై యుద్ధ ట్యాంకర్లతో, తుపాకులు చేతబట్టి వీరోచిత%శీ%గా పోరాటాలు చేసి తుపాకీ తూటాలకు ఎదురొడ్డి భారత దేశం కోసం ప్రత్యర్థులను మట్టుబెట్టిన యుద్ధ వీరుడు, వీర జవాన్, హవాల్దార్ హెడ్ క్లర్క్ రామకృష్ణ అని ఆయన సేవలకు సలాం అంటూ... ఆయన సేవలను ప్రశంసించారు. గత 30 యేండ్ల క్రితమే తన భాధ్యతల నుంచి విశ్రాంత అధికారిగా వ్యవహరిస్తూ... ఇటీవల అనారోగ్యంతో ఖమ్మంలోని తన నివాసంలో చికిత్స పొందుతూ.. శుక్రవారం మృతిచె %శీ%దారని అన్నారు. ఈనెల 14 వ తేదీన రామకృష్ణ సేవలను తమ రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో రామకృష్ణ కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించుకోవడం జరిగిందని తెలిపారు.. చైనా, బంగ్లాదేశ్ , పాకిస్తాన్ దేశాలపై జరిగిన యుద్ధంలో యుద్దవీరుడిగా అనేక అవార్డులు పొందిన భరతమాత ముద్దుబిడ్డ మన ఎలగందుల రామకృష్ణ అని, ఆయన అన్నారు.

విశ్రాంత అధికారిగా ఉన్న నేపథ్య ంలో సైనిక్ పాఠశాలలో ప్రిన్సిపల్ గా వ్యవహరించి భారత దేశ పౌరు లలో దేశభక్తిని పెంపొందింప చేసి ఆర్మీలో చేరే విధంగా రామకృష్ణ ప్రేరణ మాటల్లో చెప్పలేనిదని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఆర్మీ నాయకులు అరుణ్ ఆర్.పి.వి.సంస్థ పాలేరు నియోజవర్గ ముఖ్య బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్, గౌస్, జర్నలిస్ట్ జానిపాషా తదితరులు పాల్గొన్నారు..

---

# ఖమ్మం నందు పలు కార్యక్రమాలకు మరియు పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ..











**ఖమ్మం సూర్యా ప్రతినిధి**

శుక్రవారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం నందు పలు కార్యక్రమాలకు హాజరయ్యారు.ఖమ్మం రూరల్ వెంకటగిరి వాస్తవ్యులు మొర్రిమేకల రామసంగం కుమారుడు మోహన్ కృష్ణ వెడ్స్ గౌతమి వివాహానికి హాజరై వదువరులను ఆశీర్వదించారు. 8వ డివిజన్ గోపాలపురం బిఆర్ఎస్ నాయకులు లాల్ సాహెబ్ మరియు కొర్ర లోకేష్ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.27వ డివిజన్ శ్రీనివాస్ నగర్ చింతల ప్రసాద్ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .శ్రీనివాస్ నగర్ చిత్తలూరి నర్సయ్య ఇటీవల శస్త్ర చికిత్స చేయిచుకొనగా వారి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.29వ డివిజన్ బిఆర్ఎస్ నాయకుడు ఎర్రా అప్పారావు భార్య కృష్ణవేణి ఇటీవల శస్త్ర చికిత్స చేయిచుకొనగా వారి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఖమ్మం కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ కూరాకుల వలరాజు,మోతారపు శ్రావణి సుధాకర్,పసుమర్తి రామ్మోహన్, బిక్కసాని జస్వంత్,దనాల శ్రీకాంత్, డోన్వాన్ రవి,తోట వీరభద్రం ,పాలడుగు పాపారావు,పత్తిపాక రమేష్ ,దడాల రఘు,దండగల రాం బాబు,సిరిపురపు సుదర్శన్,గొల్లపుడి రాంప్ర సాద్, మిట్టపల్లి ఎస్టి సెల్ అధ్యక్షుడు సురేష్,ఖయుమ్,పిన్ని కోటేశ్వరరావ ,అశోక్,వీరేందర్, మోహన్,తిరుపతి రావు,మల్లేశం, పణి,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

---

# రాజ్యాంగ పరిరక్షణ వేదిక నేలకొండపల్లి మండల చెరువు మాదారం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మహబూబ్, హఫీజ్, నియామకం..

## –"నూతన కమిటీకి పలువురి శుభాకాంక్షలు..



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ముస్లిం మైనార్టీల వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం నిర్మితమైన రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్,జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ సమక్షంలో నేలకొండపల్లి మండలం చెరువు మాధారం నూతన కమిటీ నియామకం జరిగింది... శుక్రవారం మస్జిద్ ఆవరణలో ఆర్ పీ వీ సంస్థ నూతన కమిటీ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులుగా మహబూబ్, హఫీజ్, గౌరవ సలహాదారులుగా నజీర్, ఉపాధ్యక్షులుగా హమీద్, సహాయ కార్యదర్శిగా అమీర్ పాషా, కోశాధికారిగా ........ నియమితులయ్యారని తెలిపారు.. ఈసీ సభ్యులుగా ఎస్కే రఫీ, హుస్సేన్, రజియుద్దీన్, నాగుల్ మీరా తదితరులను నియమించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..శుభాకాంక్షలు తెలిపిన వారిలో ముస్లిం మైనార్టీ నాయకులు, పాలేరు నియోజక వర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దిన్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు షేక్ సుభాని, పూర్వ సదర్ లు తదితరులున్నారు..

# రాజ్యాంగ పరిరక్షణ వేదిక 4వ డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా

## –షేక్ అక్బర్ , ఖమర్, గౌరవ సలహాదారులుగా (సదర్) యాసిన్ ల నియామకం..

## –"నూతన కమిటీకి పలువురి శుభాకాంక్షలు..



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్** ముస్లిం మైనార్టీల వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం నిర్మితమైన రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్,, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ సమక్షంలో ఖమ్మం నగరంలోని నాలుగో డివిజన్ లో నూతన కమిటీ నియామకం జరిగింది. శుక్రవారం ఖమ్మం నగరంలోనినాల్గవ డివిజన్ పాండురంగాపురంలో గల మస్జిద్ ఎ ఫర్హాన్ మస్జిద్ ఆవరణలో ఆర్ పీ వీ సంస్థ నూతన కమిటీ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులుగా మాజీ కౌన్సిలర్ షేక్ అక్బర్, ఖమర్, గౌరవ సలహాదారులుగా మస్జిద్ (సదర్) ప్రెసిడెంట్ లియాసిన్, మౌలానా అన్వర్ ఆసాధి,ఉపాధ్యక్షులుగా డాక్టర్. షేక్ నజీర్, జానిపాషా, మీరాజ్ భాయ్, సహాయ కార్యదర్శిగా షేక్ రఫీ, జాయింట్ సెక్రటరీగా రఫీ, కోశాధికారిగా ........ఈసీ సభ్యులుగా జానీ (కార్ ఆక్స సరీస్ ఓనర్) , ముజీబ్, షరీఫ్, సుభాని, జమీరుద్దీన్, సలీం, షఫీ, పాషా, మొయి నుద్దీన్, బడేమియా తదితరులను నియమించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.. శుభాకాంక్షలు తెలిపిన వారిలోముస్లిం మైనార్టీ నాయకులు, పూర్వ సదర్ లు తదితరులున్నారు..ఖమ్మం కార్పొరేషన్ లోని నాలుగో డివిజన్ పాండురంగాపురం లోని మస్జిద్ ఏ ఫర్హాన్ ఆవరణలో ఆర్ పి వి సంస్థ నూతన కమిటీ..

# నేడు విద్యుత్ అంతరాయం



**కల్లూరు మే16(సూర్య న్యూస్)'** మరమ్మతుల కారణముగా శనివారం ఉదయం 8 గంటల నుండి 10 వరకు కల్లూరు సబ్ స్టేషన్ పరిది లో గల కల్లూరు, చంద్రుపట్ల,రఘునాథ గూడెం, నారాయణపురం, గోపాలదేవ బోయిన పల్లి,వాచ్యా నాయక్ తండా, హనుమాతండా, గనియతండా,లాక్మతండా,చెన్యా తండా,లోకారం, పుల్లయ్యబంజార పడమట లోకారం గ్రామాలలో విద్యుత్అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారి ఆర్. వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు ఇవ్వాలి

## -సిపిఎం ఆధ్వర్యంలో మండల తహశీల్దార్,ఎంపీడీవో కార్యాలయాల ఎదుట ధర్నా

## – అధికారులకు వినతి పత్రం అందించిన సిపిఎం నాయకులు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –**
అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఎం పార్టీ జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహశీల్దార్,ఎంపీడీవో కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని, అర్హులను ఇందిరమ్మ కమిటీలు విస్మరించాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని, వితంతువులు, వికలాంగులకు ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. మండల పరిధిలోని గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి నెలలు గడుస్తున్న ఏ ఒక్కరికి నూతన రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ మాట్లాడుతూ గత పదేళ్లుగా నూతన రేషన్ కార్డులు,పెన్షన్లు మంజూరు చేయలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా కొత్తగా పెన్షన్,రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. అనంతరం





మండల ంలో నెలకొన్న పలు సమస్యలపై తాహశీల్దార్ స్వాతిబిందు, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి లకు వినతి పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు భానోత్ ఈశ్వర్,గార్లపాటి వెంకటి,పద్దం సుగుణ,వలమల చందర్రావు,రెడ్డి బోయిన గోవిందు,శాఖ కార్యదర్శిలు ఇల్లంగి సీతారాములు, బొల్లి లక్ష్మయ్య, బోడా అభిమిత్ర, ధరావత్ వేణు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –**
అఖిల భారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకేఎస్) ఆధ్వర్యంలో మండలంలోని అన్నారుపాడు, వీరభద్రపురం, నరసాపురం, గుండ్లరేవు, రాంపురం, వినోభనగర్ గ్రామాలల్లో గ్రామ స్థాయి జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించారు. సమావేశాలను ఉద్దేశించి కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ ధర్మ మాట్లాడుతూ జిల్లాలో అనేక రైతాంగ సమస్యలు పరిష్కారం కొరకు ఏఐయుకేఎస్ రాజీలేని పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. కల్తీ విత్తనాలు,ఎరువులను నివారించాలని, మార్కెట్ లో సౌకర్యాలు కల్పించాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ పార్లమెంటులో చట్టం చేయాలని,కేంద్రం తెచ్చిన విద్యుత్తు సవరణ బిల్లును రద్దు చేయాలని, రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని పలు సమస్యలపై ఏఐయుకేఎస్ అనేక పోరాటాలు చేసి రైతుల పక్షాన నిలబడిందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అఖిల



భారత ఐక్య రైతు సంఘం మహాసభలు దమ్మపేటలో ఈ నెల 24,25 తేదీల్లో జరగబోతున్నాయని ఈ మహాసభలను విజయవంతం చేయాలని రైతాంగ వర్గానికి కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించాలని నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాలలో ఐక్య రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు లింగాల వీరభద్రం,తోటకూరి నరేష్,మండల నాయకులు పైదా వెంకటేశ్వర్లు, తెల్లం కృష్ణయ్య, గుగులోతు బాలకోటి, లింగ, పి బాబురావు, లక్ష్మణ్, బాలు, రాజు, జవహర్లాల్, వీరు, ధన్వంతరావు, కోటియా,తాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పరిశోధన కేంద్రలో శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి....

## – సీనియర్ సైటింస్ట్ డాక్టర్ ఎం.శ్యాంప్రసాద్

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న శిక్షణ 'జలాశయాలలో మత్స్య అభివృద్ధి : యాజమాన్య పద్ధతులు' అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 2వ రోజు శుక్రవారం విజయవంతంగా ముగిసింది. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మం, నిజామాబాద్, హనుమకొండ, కామారెడ్డి, కొమరం భీమ్, నాగర్ కర్నూల్, సూర్యాపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సిరిసిల్ల (10 జిల్లాలు) నుంచి 30 మంది మత్స్య కారులు హాజరైనారు. డాక్టర్ ఎం.శ్యాంప్రసాద్ సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్, మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడుతూ..సిఫా పోర్టబుల్ హేచరీ గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు. సీఫా పోర్టబుల్ హేచరీలో చేప పిల్లల తయారీ కోసం ఎలాంటి మెలకువలు తీసుకోవాలి, ఎలాంటి హార్మోన్ ఇంజక్షన్స్ ఎంత మోతాదులో ఇవ్వాలో, మార్కెట్లో ఎలాంటి హార్మోన్స్ అందుబాటులో ఉన్నాయో తెలుపుతూ మగ, ఆడ తెల్ల చేపలకు మత్స్యకారుల స్వహస్తాలతో హార్మోన్ ఇంజక్షన్స్ ఇప్పించారు. ఖమ్మం జిల్లాలోని మంగళగూడెంలో క్షేత్రస్థాయిలో ఉన్న 'రీ సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టం' (రాస్) యూనిట్ ను, జుజ్జులరావుపేట లో గల 'నగేష్ సమీకృత చేపల పెంపకమును', పాలేరులో గల బద్రి ఐస్ ప్లాంట్, పాలేరు జలాశయములో గల పంజరాలలో చేపల పెంపక యూనిట్ ను






తెలంగాణ మత్స్యకారులు క్షేత్రస్థాయిలో సందర్శించి వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పాలేరు మత్స్య పరిశోధన స్థానంలో క్షేత్రస్థాయిలో చేపల మేత తయారీ, చేపల నెట్టు తయారీ, చేపలు పట్టుటకు వాడే వలల శుభ్రత, చేపలకు ఉప్పు చికిత్స, ప్లవకాల సేకరణ, గుర్తించుట, నీటి కీటకాల నిర్మూలన, బయో ఫ్లాక్ ఇనాక్యులం తయారీ, మెన్యూరింగ్, చెరువులో సున్నం చల్లుట, ఫెర్టిలైజేషన్, ఫార్మాలిడిహైడ్ చికిత్స, చేప పిల్లల కౌంటింగ్, ల్యాబ్ డిసీజ్ డయాగ్నోసిస్, సిఫా పోర్టబుల్ హేచరీల గురించి క్షేత్రస్థాయిలో మత్స్యకారులు సంక్షిప్తంగా నేర్చుకున్నారు. కార్యక్రమములో బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త, పి. శాంతన్న మత్స్య శాస్త్రవేత్త, శిగా నాగరాజు, తాటికొండ భార్గవి (యంగ్ ప్రొఫెషనల్స్) పాలేరు మొదలగువారు పాల్గొన్నారు.

# పోక్సో చట్టం, సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

## – డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్) –**
ఉపాధ్యాయులు పోక్సో చట్టం, సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో జరుగుతున్న ఆంగ్ల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా పోక్సో చట్టం, బాలికల అక్రమ రవాణా, సైబర్ నేరాల పట్ల ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం నేరం చేయడమే కాకుండా, నేరాన్ని దాచిపెట్టడం కూడా నేరంగా పరిగణించబడుతుందని తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చిన దగ్గర నుండి పాఠశాల నుండి వెళ్లే వరకు ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని, తెలియని కాల్స్ కు సమాధానం ఇవ్వడం వల్ల మన అకౌంట్ హ్యాక్ అయి అందులో ఉన్న సొమ్ము మొత్తం చోరీకి గురవుతుందని, అందుకే అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే కాల్స్, వీడియో కాల్స్ కి సమాధానం ఇవ్వవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ జిల్లా ప్లానింగ్ కో–ఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, వన్ టౌన్ ఇన్స్ పెక్టర్ కరుణాకర్, ఎస్ ఐ విజయ, రిసోర్స్ పర్సన్లు సైదులు, మీరా హుస్సేన్, మురళి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.





# షిరిడీలో సాయినాధుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దంపతులు..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –**
అత్యంత మహిమగల షిరిడి సాయినాధుడను అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ దంపతులు పిల్లలతో పాటు శుక్రవారం దర్శించుకున్నారు. మహారాష్ట్రలోని పుణ్యక్షేత్రమైన షిరిడి సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే జారే దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు, అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజానీకం అందరూ సుఖశాంతులతో ఉండాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పై షిరిడి సాయినాధుని కరుణాకటాక్షాలు ఉండాలని షిరిడి సాయి బాబాను ఎమ్మెల్యే జారే కోరారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన బాబాను ప్రార్థించారు.



# హనుమయ్యకు ప్రత్యేక పూజలు

## – భజనలతో హోరెత్తించిన అంజన్న మాలదారులు

**ఖమ్మం న్యూస్, సూర్య టౌన్ మే 16:**
శ్రీరామ భక్తుడు, రామదూత ఆంజనేయ స్వామికి ఖమ్మం నగరం ముస్తఫానగర్ లోని అయ్యప్ప ఆర్గానిక్ మిల్క్ నంచర్ల జనార్ధనచారి ఆధ్వర్యంలో శుక్రవారం ఆంజనేయ స్వామికి విశేష పూజలు నిర్వహించారు. గురు స్వాములు మధుసూదన్ రావు, బండారు రామకృష్ణలు నిర్వహించిన ప్రత్యేక పూజలలో అంజన్న మాలదారులు తమ భజనలతో హోరెత్తించి వారి భక్తి భావన చాటుకున్నారు. మండుతున్న వేసవికాలంలో సైతం కాళ్లకు చెప్పులు లేకుండా ఆంజనేయ మాల ధరించిన స్వాములు 41 రోజులు దీక్ష వహించి తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో వేంచేసియున్న ప్రముఖ హనుమాన్ దేవాలయాలకు వెళ్లి ఇరుముడులు సమర్పించి మాల ధారణ దీక్ష విరమిస్తారు. రామకృష్ణ గురు స్వామి గత 19 సంవత్సరాలుగా హనుమంతుని మాల ధరించి ఎంతోమంది భక్తులకు మాల ధరింపజేసి ఆంజనేయ స్వామిపై ఆయనకున్న అపార భక్తిని తోటి భక్తులకు తెలియజేస్తూ శ్రీ సీతారామచంద్ర స్వామి పట్ల ఆయనకున్న భక్తిని పలువురుకి తెలియజేయడం విశేషం.



# మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలి

**-గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు బానిసలు ఎవరు కావద్దు**

**- మీ బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దు,- మీ కుటుంబాలకు దూరం కావద్దు**

**- మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ లకు సహకరించాలి, -వైరా ఎస్సై పి రామారావు**



**వైరా టౌన్ (సూర్య న్యూస్):-మే 16**

యువత గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు అలవటు పడి మీ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వైరా ఎస్సై వి రామారావు యువతకు సూచించారు గురువారం ఎస్సై రామారావు మాట్లాడుతూ మీ కుటుంబ సభ్యులలో లేదా బంధువులలో , స్నేహితులలో ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటు అయినట్లయితే అలాంటి వారి వివరాలను పోలీసులకు అందించాలని ఆయన సూచించారు. గంజాయి పెంచిన, ఇతర నిషేధితమత్తు పదార్థాలు పెంచిన, , రవాణా చేసిన అలాంటి వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని సూచించారు. యువత గంజాయికి బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని మత్తుకు అలవాటు కావడంతో జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు కుటుంబ సభ్యులు మానసిక క్షోభకు గురైవుతున్నారని తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని, గంజాయి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూల కోసం అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .అదేవిధంగా తెలియని వ్యక్తులు మీకు ఏమైనా పట్టుకోమని ఇస్తే వాటిని పట్టుకోవద్దని ఎస్సై రామారావు సూచించారు.

# జంగాల కాలనీ ప్రజలకు వెలుగునందించిన ఎమ్మెల్యే మట్ట

**- మాట తప్పని ఎమ్మెల్యేకు మా కృతజ్ఞతలు ౹ జంగాల కాలనీవాసులు.**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

స్థానిక జవహర్ నగర్ కాలనీ లో జంగాల కాలనీ కీ సుమారు 80 కరెంట్ పోల్స్ కు సత్తుపల్లి మున్సిపాలిటీలో ద్వారా 14,35,000 రూపాయలు విలువ గల చెక్కు ను శుక్రవారం నాడు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం లో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా ఎలక్ట్రికల్ డి ఈ రాములు నాయక్ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జంగాల కాలనీ వాసులు మాట్లాడుతూ అభివృద్ధి లో ఎంతో వెనకబడిన మా జంగాల ప్రాంతాన్ని ఆనాడు అసెంబ్లీ ఎన్నికలు ముందు మా కాలనీలోని ఇంటి, ఇంటికి వచ్చి మా జంగాల కాలనీ లో వున్న కరెంటు సమస్య, డ్రైనేజి సమస్య, త్రాగు నీటి సమస్య, ఇల్లు సమస్యలు స్వయంగా చూసిన మన సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి అని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎమ్మెల్యేగా ఇక్కడ గెలవగానే మీ అందరి దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరిస్తాను అని ఎమ్మెల్యే రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్ హామీ ఇచ్చారు అని ఇచ్చిన మాట ప్రకారం ఈనాడు మా జంగాల కాలనీ లో నీటి సమస్య పరిష్కరించటం మాత్రమే కాకుండా మా జంగాల వాసులకు సుమారు 40 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి మాకు నీడను ప్రసాదించారు అని జంగాల ప్రజలు తెలుపుతున్నాము అని ఈనాడు కరెంటు సమస్య తెలుసుకొని సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ తో, మున్సిపల్ అధికారులతో మాట్లాడి సుమారు



80 కరెంటు పోల్స్ వేపించి మా జంగాల కాలనీ లో వెలుగులు నింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదములు అని తెలియజేసినారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ నరసింహ, ఎలక్ట్రికల్ డీ ఈ రాములు నాయక్, సత్తుపల్లి ఏఎంసీ దోమ ఆనంద్ ,కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు మరియు సత్తుపల్లి పట్టణం జవహర్ నగర్, జంగాల కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రయాణికులే సంస్థకు మూలాధారం

**-డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి.**

**-ప్రయాణికుల మర్యాద దినోత్సవం.**

**- బస్సుల్లో ప్రయాణికులకు ఆర్టీసీ కీ చైన్లు, గులాబీలు అందజేసిన డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి .**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మర్యాద దినోత్సవం (కర్టసీడే ) సందర్భంగా శుక్రవారం సత్తుపల్లి బస్టాండ్ లో బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి గులాబీపూలు, ఆర్టీసీ ఎంబ్లంతో కూడిన కీ చైన్లను శుక్రవారం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ వారి మన్ననలు పొందాలని కోరారు. ప్రయాణికులే సంస్థకు మూలాధారమని వారి పట్ల మర్యాదగా ప్రవర్తించడం మన బాధ్యత అని ఉద్యోగులకు సూచించారు. శుక్రవారం కర్టసి డే ను పురస్కరించుకొని ప్రయాణికులకు గులాబీలను స్వయంగా అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్టీసీ యాజమాన్యం ఆదేశానుసారం కర్టసి డే జరుపుతున్నట్లు ఆమె తెలిపారు. మర్యాదపూర్వక ప్రవర్తనతో ఎంతటి సమస్యనైనా అధిగమించవచ్చునని



ఆర్టీసీ ఉద్యోగులు తప్పనిసరిగా ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి సూచించారు.అనంతరం సిబ్బందితో గేటు మీటింగ్ ను ఏర్పాటు చేసి సంస్థ అభివృద్ధికి చేపట్టాల్సిన వ్యూహాలను ఆమె వివరించారు. ముఖ్యంగా రిజర్వేషన్ బస్సులలో విధులు నిర్వహించే సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ మేనేజర్ పి.విజయశ్రీ , ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# సిపిఎం సానుభూతిపరుడు బొల్లినేని నరసింహారావు కన్నుమూత

**-భూక్యా వీరభద్రం,బాణాల శ్రీనునివాళి**



**వైరాసూర్యమేజర్ న్యూస్::**

వైరా మండలం లింగన్నపాలెం గ్రామ సిపిఎం సానుభూతిపరుడు బొల్లినేని నరసింహారావు శుక్రవారం తెల్లవారుజామున అనారో గ్యంతో మృతి చెందారు. సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం లింగన్నపాలెం గ్రామంలో బొల్లి నేని నరసింహారావు భౌతిక కాయం పై పూలమాలవేసి నివాళులర్పించారు. నరసింహారావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. నివాళులర్పించినవారు సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బాణాల కృష్ణమాచారి, సిపిఎం సీనియర్ నాయకులు పోరుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, షేక్ జానీ మియా, తోటకూర బాబురావు, మండల కమిటీ సభ్యులు మాగంటి తిరుమలరావు, ద్రోణాదుల నాగేశ్వరరావు, మేడా షరాబంది, సిపిఎం నాయకులు షేక్ ఉద్దండు సాహెబ్,సయ్యద్.అతావుల్లా,సజ్జ నాగేశ్వర రావు, చెంగల తిరుపతమ్మ, బాణాల నాగ బ్రహ్మాచారి, జుంజునూరు కృష్ణయ్య, తోటకూర శ్యాంసుందర్, చెంగల లక్ష్మయ్య తదితరులు పుష్పాలు వేసి నివాళులర్పించారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వైరాసూర్యమేజర్ న్యూస్::**

వైరా సబ్ స్టేషన్, వైరా టౌన్ -2 ఫీడర్ లో మరమ్మతుల కారణంగా ఫిషర్ కాలనీ, శాంతి నగర్, సంత బజార, కోటయ్య హాస్పిటల్ ఏరియా, యాదవ్ బజార, మహాలక్ష్మి టెంపుల్ ఏరియా, బీసీ కాలనీ పరిసర ప్రాంతంలో ఉదయం 9.00 నుండి 11.00 వరకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగును. కావున గృహ, వాణిజ్య, రైతులు ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరించగలరని ఏఈ సుందరకుమార్ ప్రకటనలోతెలిపారు.

# దేవరపల్లి ని పరామర్శించిన మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ సభ్యులు



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మే 16 :**

మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య ప్రధాన అనుచరులు తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు దేవరపల్లి పట్టాభిరామ్ తన డ్రైవర్ ఇటీవల హైదరాబాద్లో రోడ్డు ప్రమాదంలో గాయాలు పాలై తిరిగి క్షేమంగా ఇంటికి చేరుకున్న విషయాన్ని తెలుసుకున్న మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ప్రముఖ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ ఆధ్వర్యంలో తన మిత్ర బృందంతో శుక్రవారం దేవరపల్లి పట్టాభిరామ్ నివాస గృహము అయినటువంటి లింగాల గ్రామానికి చేరుకొని పట్టాభిరామ్ ను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ సభ్యులు మాజీ గ్రామ సర్పంచ్ లు ప్రస్తుత సొసైటీ అధ్యక్షులు ఫోటో గ్రాఫర్లు వ్యాపారవేత్తలు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సండ్ర అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ గండు హరి కిషోర్ కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ఆర్. అరుణ్



వైరాసూర్యమేజర్ న్యూస్ః
ప్రముఖ ఆస్ట్రాలజిస్ట్, న్యూమరాలజిస్ట్, పామిస్ట్, బి.సి సంఘం విద్యార్థి విభాగం జాతీయ అధ్యక్షులు డాక్టర్. గండు హరికిషోర్ గౌడ్ ని ఖమ్మం జిల్లా వైరాలో ఆయన నివాసంలో బిజెపి . ఎం పి ఆర్ కృష్ణయ్య తనయుడు డాక్టర్ .అరుణ్ మర్యాద పూర్వకంగా కలిశారు..హనుమాన్ మాల ధారణ ధరించిన డాక్టర్ గండు హరి కిషోర్ కి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.. భవిష్యత్ లో జాతీయ స్థాయి బీసీ కార్యక్రమాలు నిర్వహణ, సలహాలు, సూచనలు పలు అంశాలు ఆయనతో కాసేపు చర్చించారు.

## విద్యుత్తు నిలిపివేత



కల్లూరు సూర్య రూరల్ న్యూస్ మే 16 :
మండల పరిధి పెద్ద కోరుకొండి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు శనివారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమంలో భాగంగా విద్యుత్తును నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రామ్ రెడ్డి తెలిపారు అందులో భాగంగా విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల గ్రామాల వినియోగదారులు అందరూ విద్యుత్ అధికారులకు సహకరించవలసిందిగా ఆయన కోరారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్ అందజేత



వైరా టౌన్ (సూర్య న్యూస్ ):-
వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కొమ్మిశెట్టి శ్రీధర్ పుష్పావతి దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని నిరుపేదలకు నిత్యవసర సరుకులు దివ్యాంగురాలికి ట్రై సైకిల్ విద్యార్థినికి సైకిల్ ను లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం అందించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ విచ్చేసి మాట్లాడుతూ పేదలను నిరుపేదలను అభాగ్యులను ఆదుకోవడంలో స్వచ్ఛంద సేవలు ముందుకు రావాలని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 19 సంవత్సరాలుగా ఎంతోమంది పేదలను ఆదుకున్న చరిత్ర లయన్స్ క్లబ్ కుందని అన్నారు పేదలను ఆదుకున్నప్పుడే మానవ జీవితం సార్థకం అవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు అనంతరం కొమిరిశెట్టి శ్రీధర్ పుష్పావతి దంపతులు లయన్స్ క్లబ్ సభ్యుల మధ్య కేక్ కటింగ్ చేశారు అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో ఇరువురి దంపతులకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు అనంతరం క్లబ్ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు నూకల శ్రీనివాసరావు ఏడు నూతల బుచ్చి రామారావు క్లబ్ సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు గద్దె నీరజ మిట్టపల్లి సత్యంబాబు కొల్లా రాంబాబు తాటికొండ రాము గజానన కమిటీ అధ్యక్షులు ఊరుకొండ శ్రీనివాసరావు ముళ్ళపాటి రంగారావు విలిసెట్టి నరసింహారావు నాళ్ళ గంగాధరరావు గోపిశెట్టి నరసింహారావు కుటుంబ సభ్యులు కాటేపల్లి ఉపేందర్ రావ్ విజయ వసంత తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండి... నాయిని రాజేందర్ రెడ్డి

### -కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### -జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, జిల్లా అబ్జర్వర్ బత్తిని శ్రీనివాస్



మధిర, సూర్య మేజర్ న్యూస్ :
మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ నందు శుక్రవారం మధిర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ ఎన్నికల సన్నాహక సమావేశం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి హనుమకొండ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మరియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ జిల్లా అబ్జర్వర్ బత్తిని శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముందుందని సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాల న్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నందున గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నే నమ్ముకుని పార్టీ కష్ట కాలం నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, గెలుపు కోసం కృషిచేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయటానికి సిద్ధంగా ఉన్నదని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా కృషి చేయాలన్నారు. జిల్లా అబ్జర్వర్ బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణాల మున్సిపల్ స్థాయిలో డివిజన్లవారీగా అధ్యక్షులు నియమించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రతి మండలంలో గ్రామ శాఖ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ ఎరుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు మరియు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన

### - ఎమ్మెల్యే మాళోత్ రాందాస్



వైరాసూర్యమేజర్ న్యూస్ః-
వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.సందర్భంగా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ఇంత లోటు బడ్జెట్ లో ఉన్న ప్రజా సంక్షేమ ఎక్కడ కుంటు పడకూడదని ఉద్దేశంతో ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలను కచ్చితంగా వారికి అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేది చర్యలు తీసుకొని ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించటమే కాకుండా ఏదైతే హామీ ఇచ్చిందో హామీ ప్రకారం నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తు వారి కుటుంబంలో వివాహంలో హార్థిక నిబంధన ఉండకూడదని ఆడకూతురి వివాహానికి ఎటువంటి ఇద్దబంది లేకుండా ఆర్థిక సహాయం కింద ఈ ఆర్థిక సహాయానికి ప్రభుత్వం అందించడం జరిగింది ఈ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి గారి నాయకత్వం మీరంతా ఆశీర్వదించాలని మీ అందరిని కోరుకుంటున్నాను ఈ ఆర్థిక సహాయాన్ని మీ ఆర్థిక వ్యక్తులు బాటుకు ఎంతగానో దోహదపడుతుందని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ ఆడ కూతురు వివాహ కానుక రాష్ట్ర ప్రభుత్వ అందించడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా కొన్ని ఆడారు అదే విధంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ లబ్ధిదారులు ఉద్దేశించి ఈనాడు ఎందరో వైద్య నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారా వారు ఆర్థిక అవసరాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుంచి ఎంతో కొంత వారు వైద్య చికిత్సల కొరకు సహాయం అందం వాళ్ళనే సదుద్దేశంతో ఈరోజు వారికి సీఎం సహాయ నిధి కింద రోగులకు హాస్పటల్ వైద్య ఖర్చుల నిమిత్తం అందించడం జరుగుతుంది ఇది రాష్ట్ర ప్రభుత్వం అందించటం చాలా మంచి ఆలోచనని వారి ఆరోగ్య అవసరాలను తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా ముందుంటుందని ఇలా వైద్యానికి ఆర్థిక సాయం చేయడం రాష్ట్ర ప్రభుత్వం చేయడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, మచ్చ బుజ్జి, శీలం చంద్రశేఖర్ రెడ్డి, చింతనిప్పు మాధవరావు, ధర్నా రాజశేఖర్, వీరంశెట్టి సీతారాములు, శీలం నాగిరెడ్డి, షేక్ సైదా, తుమ్మల సత్యం, శ్రీరామునేని తిరుపతిరావు, నర్వనేని అశోక్, కట్ల సంతోష్, కోలికొండ వీరభద్రం, జవ్వాజి నాగరాజు, మోరంపూడి మధు, నాగనబోయిన కృష్ణ, పఠాన్ జాన్, తడికమళ్ళ నాగేశ్వరాలు, కొరివి కాటమరాజు, తెల్లూరి వీరయ్య, వైరా తహసిల్దార్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పథకంలో గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాల నుండి దరఖాస్తులు ఆహ్వానం

### -షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ నిర్వహించే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ మెడల్ కింద కొత్త పాఠశాలల ఎంపిక కోసం 2025-26 విద్యా సంవత్సరానికి ప్రసిద్ధ, గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు చేసే పాఠశాలలు స్టేట్ బోర్డ్ లేదా సెంట్రల్ బోర్డ్ ద్వారా గుర్తించబడాలని,సంబంధిత పాఠశాలలో గత (5) సంవత్సరాల్లో 7 వ, తరగతి,10 వ తరగతిలో 90 శాతం కంటే ఎక్కువ ఫలితాలు , 50 శాతం కంటే ఎక్కువ మొదటి తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు.సంబంధిత పాఠశాలలు మంచి విద్యా ప్రమాణాలను కలిగి ఉండి,విశాలమైన గదులు, వసతి, విశాలమైన క్రీడా మైదానం, క్రీడా పరికరాలు, పాఠశాల లైబ్రరీ కంప్యూటర్ ల్యాబ్ కలిగి ఉండాలన్నారు. అనుభవజ్ఞులైన మరియు అర్హత కలిగిన బోధనా సిబ్బందిని కలిగి ఉండి,50 శాతం కంటే ఎక్కువ సాధారణ సిబ్బందిని కలిగి ఉండాలి.పైన పేర్కొన్న అర్హత కలిగిన పాఠశాలలు తమ ప్రతిపాదనలను అన్ని సర్టిఫికెట్లతో తేది:25.05.2025 లోగా డిప్యూటీ డైరెక్టర్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, వి.వెంకటాయపాలెం, ఖమ్మం కార్యాలయంలో సాయంత్రం గం.5.00 లోపు సమర్పించాలని తెలిపారు.పాఠశాలల ఎంపిక కలెక్టర్ చైర్మన్ అధ్యక్షతన జిల్లా ఎంపిక కమిటీ ద్వారా జరుగుతుందని తెలిపారు.

# రైతులు వరి కొయ్యలను తగలబెట్టవద్దు: జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**



రైతులు వరి కొయ్యలను తగలబెట్టవద్దని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య రైతులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కూసుమంచి మండలంలోని జుజ్జుల్ రావుపేట గ్రామంలో వరి కొయ్యలను తగలబెట్టిన రైతుల వ్యవసాయ క్షేత్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ.. పంట అవశేషాలు తగలబెట్టడం ద్వారా ఒక టన్ను వరిగడ్డి కాల్చడం వల్ల 5.5 కిలోల నత్రజని, 2.3 కిలోల భాస్వరం, 25 కిలోల పొటాషియం, 1.2 కిలోల సేంద్రియ కార్బన్ కోల్పోవడం జరుగుతుందని, అదేవిధంగా 60 కిలోల కార్బన్ మోనాక్సైడ్, 1460 కిలోల కార్బన్ డయాక్సైడ్, 199 కిలోల బూడిద,2 కిలోల సల్ఫర్ డయాక్సైడ్ వాతావరణంలోకి విడుదలై వాయు కాలుష్యం అవుతుందని తద్వారా మానవుల ఊపిరితిత్తులకు సమస్యలు కలిగించే క్యాన్సర్ కారకాలు విడుదలవడం ద్వారా కలిగే నష్టాలు గురించి రైతులకు వివరించారు. పంట అవశేషాలను కాల్చకుండ పంటల నుండి వచ్చే అవశేషాలు ఏ విధంగా వినియోగించుకోవాలి స్వల్పకాలిక వరి రకాలను ఎన్నుకోవడం ద్వారా త్వరగా కోతలు చేపట్టి పంట వ్యర్థాలను నేలలో కలియదున్ని వరిగడ్డిని తొందరగా అనగా 15 నుండి 20 రోజులలోపు కుల్లడానికి సింగిల్ సూపర్ ఫాస్పేట్ లేదా సూక్ష్మజీవుల నుండి తయారుచేసిన పదార్థాలను ఉపయోగించి త్వరగా పంట వేసుకోవడం.కొయ్యకాళ్లను భూమిలో కలియదున్నితే గడ్డి ద్వారా పోషకాలు తిరిగి నేలకు చేరుతాయని, పొలం దున్నే 10 రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలి, తర్వాత ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్ఫేట్ చల్లాలి. దీంతో భూమి దెబ్బతినడం నుంచి తప్పించడం కాకుండా భూమిలో సేంద్రియ పదార్థాల స్థాయిని పెంచవచ్చని, పంట అవశేషాలను తగలబెట్టకుండా వ్యవసాయంతో పాటు వివిధ పరిశ్రమలకు ముడి సరుకుగా వాడుతూ సద్వినియోగం చేయడం ద్వారా ఇటు భూసారం పెరిగి వాతావరణ కాలుష్యం తగ్గి, ఎరువులు మోతాదును తగ్గించుకొని, ఖర్చు తగ్గే విధంగా లాభసాటిగా మార్చుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత,మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, నవీన్, సౌమ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరండి....

## -జీళ్ళచెరువులో మరియు లాల్ సింగ్ తండా హైస్కూల్ ఆధ్వర్యంలో బడిబాట..

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**





ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులతో విద్యాబోధన కల్గి ఉందని, మంచి ఫలితాలు వస్తున్నాయని జీళ్ళచెరువు మరియు లాల్ సింగ్ తండా,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మ శ్రీనివాస్ రావు, బానోతు నవీన్ తెలిపారు. శుక్రవారం జీళ్ళచెరువు, లాల్ సింగ్ తండా, గ్రామంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మ శ్రీనివాస్ మరియు నవీన్, ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు , పూర్వ విద్యార్థులతో కలిసి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులతో పాటు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, దుస్తులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని హెచ్ఎం శ్రీనివాస్, నవీన్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక రకాలుగా ప్రయోజనాలు ఉన్నాయని, ఉచితంగా చదువులను అందిస్తున్నామని, నాణ్యమైన విద్యాబోధన ఉంటుందన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆలోచించాలని ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్ట్రెంత్ తగ్గిపోతుందని, మన ఊరి కోసం,మన పిల్లల చదువుల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని అన్నారు. తద్వారా పాఠశాలను రద్దు చేసే అవకాశం ఉందన్నారు. మన పాఠశాలను మనం కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్థులకు ఉందని కోరారు. విద్యార్థులను ఉన్నత పాఠశాలకు పంపించాలని, విద్యార్థుల బాధ్యతను తీసుకుంటామని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్థులు నాగేశ్వరావు,ఉపాధ్యాయులు చంద్రశేఖరరావు, పద్మజ, నీరజ, నందమూరి నరసింహారావు, అరుణ, సన్నీ, బానోత్ నవీన్, శ్రీదేవి, గ్రామస్తులు వెంకన్న, రమేష్, నగేష్, అప్పారావు, లింగయ్య, వీరబాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణత్యాగం చేసిన మురళీకి జోహార్లు...

## ఎమురళీ చిత్రపటానికి నివాళి అర్పించిన చిన్నగోపతి గ్రామస్తులు..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

భారత్,పాకిస్తాన్ దేశాల మధ్య ఇటీవల జరిగిన అపరేషన్ సింధూర్ లో బాగంగా పాకిస్తాన్ల పై వీరపోరాటం చేసి మృతి చెందిన మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మండలంలోని చిన్నగోపతి గ్రామంలో సామాజిక సేవా కార్యకర్త దునుకు వేలాద్రి ఆధ్వర్యంలో మురళీ నాయక్ ఆత్మ శాంతి చేకూరాలని సంతాప కార్యక్రమాన్ని గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న గ్రామపెద్దలు కొవ్వొత్తుల వెలిగించి కొంతసేపు మౌనం పాటించారు.పూలమాలలు వేసి నివాళులర్పించి జోహార్లు, జోహార్లు అ%శీ%టు దేశం కోసం ఆయన చేసిన ప్రాణ త్యాగాన్ని గుర్తు చేస్తూ మాట్లడినారు.కేంద్ర ప్రభుత్వ ప్రకటనతో దేశ రక్షణలో బాగంగా నేను సైతం అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర%శీ% లోని సత్యసాయి జిల్లా కోరుట్ల మండలం కల్లితండ గ్రామానికి చెందిన రాం నాయక్, జ్యోతిబాయి దంపతుల ఏకైక సంతానం మురళీ నాయక్ దేశ రక్షణ దళంలో పనిచేయాలని తన దృఢ సంకల్పంతో అతి చిన్న వయస్సులోనే అగ్నివీర్ (సైన్యంలో)చేరి నాసిక్ లో శిక్షణ పొంది అస్సాం రాష్ట్రంలో ఉద్యోగం నిర్వహిస్తునాడు.ఈ నేపథ్యంలోనే గత నెలలో కాశ్మీర్ ప్రాంతంలో గల పహాల్గం వద్ద ఉగ్రవాదుల దాడుల్లో మనదేశానికి చెందిన 26మంది చనిపోవడంతో,పాకిస్తాన్ దేశం సహకరిస్తున్న ఉగ్రవాదులను మట్టుపెట్టేందుకు తీసుకున్న నిర్ణయంలో ఆపరేషన్ సిందూర్ కార్యక్రమంలో పాల్గొని దేశరక్షణలో బాగంగా రాజోలి సెక్టర్ఎల్ ఓ సీ వద్ద ప్రాణాలు విడిసిన మురళీ నాయక్ నీ ఆశయం వృదకానివ్వ మని మా కోసం ప్రాణాలు విడిసిన నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జ్యోతి, పొట్లపల్లి శ్రీను,దేరంగుల లక్ష్మయ్య,బండారు మల్లయ్య,అంగిరిక ఆదినారాయణ,నోముల జనార్ధన్,హనమయ్య,గోవర్ధన్,పొట్లపల్లి అప్పారావు,కొండయ్య,మలకయ్య పాల్గొన్నారు.

# వధూవరులకు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఆశీర్వాదం

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.**



మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మేడేపల్లి వెంకన్న - వీరమ్మ ల కుమారుడు పరశురాం - లావణ్యాల వివాహం సందర్భంగా శుక్రవారం పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గట్టుసింగారం గ్రామంలోని వెంకన్న నివాసంలో నూతన వధూవరులను ఆశీర్వదించి అక్షింతలు వేశారు.అనంతరం పెరికసింగారం గ్రామానికి చెందిన దొంగరి శ్రీను - శైలజల కుమారుడు విజయ్ కాంత్ వర్మ - రామలను ఖమ్మం రూరల్ మండలంలోని టిసివి రెడ్డి ఫంక్షన్ హాల్లో హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య,మహమ్మద్ ఆసిఫ్ పాషా,మాజీ ప్రజా ప్రతినిధుల స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సండ్ర కృషి ఫలితమే వేంసూరు, కల్లూరు మండలాల్లో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పై ఎగ్జిట్ లు

## -సెంటర్ను ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపిన వేంసూరు కల్లూరు మండల ప్రజలు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మే 16 :**



సత్తుపల్లి నియోజక వర్గంలోని గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భాగంగా వేంసూరు కల్లూరు మండలాల్లో ఎగ్జిట్ లేదని దీనితో ప్రజల రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారని పలు మార్లు ఇట్టి సమస్యపై అధికారులకు గతంలో విన్నవించామని అన్నారు ఆ రోజు (2023 ఫిబ్రవరి నెలలో 7 వ తేదీన) ఈ విషయమై మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆనాటి ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ లోకసభ పక్ష మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్థ సారధి రెడ్డి వద్దిరాజు రవిచంద్ర తో కలిసి కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని ఢిల్లీ లో వారి కార్యాలయంలో కలిసి ఖమ్మం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే లో వేంసూరు మండలం కల్లూరు మండలం లింగాల గ్రామంలో ఎగ్జిట్లు కావాలని కోరగా కేంద్ర మంత్రి అట్టి విషయం పై సానుకూలంగా స్పందించి అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.దీంతో వేంసూరు, కల్లూరు మండల ప్రజలు సండ్ర వెంకటవీరయ్య కి కృతజ్ఞతలు తెలిపారు ఈ ఘనత కేవలం మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య కు మాత్రమే దక్కుతుందని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తెలిపారు.

# జిల్లా ఎన్ సిసి క్యాంపుకు న్యూ లిటిల్ ఫ్లవర్ ఎంపిక

**వైరాసూర్యమేజర్ న్యూస్:**



జిల్లాస్థాయి ఎన్.సి.సి. క్యాంపు నిర్వహించే ందుకు వైరాలో న్యూ లిటిల్ ఫ్లవర్ సీనియర్ సెకండరీ స్కూల్ ఎంపికైంది. వైరా న్యూ లిటిల్ ఫ్లవర్ లో ఈనెల 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు జిల్లాల స్థాయి ఎన్సిసి క్యాంపు నిర్వహించనున్నట్లు ఎన్సిసి కమాండర్ ఆఫీసర్ కోలోనల్ షేక్ భద్ర ఏవో కోలోనల్ నవీన్ యాదవ్ సందర్శించి పరిశీలించారు. ఈ పాఠశాలలో ట్రెనింగ్ క్యాంప్ నిర్వహించేందుకు వారు అనుమతించారు. ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం వరంగల్ హనుమకొండ జిల్లాలోని సుమారు 700 మంది విద్యార్థులు ఈ క్యాంపులో పాల్గొన్నవారు. ఈ సందర ్బంగా షేక్ భద్ర మాట్లాడుతూ ఎన్సిసి శిక్షణ తీసుకోవడం వలన విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ దేశభక్తి దేశ రక్షణ జాతీయ భావం సామాజిక సేవ వంటి లక్షణాలు అలవాటు పడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షాజీ, మ్యాథ్యు, ఏవోసావి ఎనేని నరసింహారావు, ఎన్సిసి ట్రైనర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

## -రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య డిమాండ్.



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-
రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎరుపాలెం మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో శుక్రవారం తెలంగాణ రైతు సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వీరయ్య మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గిట్టుబాటు ధరలు రైతు సమస్యల పరిష్కారం కోసం రైతు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదని విమర్శించారు. రైతులు అధిక దిగుబడులు సాధించినా గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలుపరచి వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్పొరేట్ శక్తులు భారత వ్యవసాయ రంగంపై కన్నేసి ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నాలు తీవ్రతరం చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రైతు సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా రైతు సదస్సులను విజయవంతం చేయాలని అన్నారు. రైతు సంఘం గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. రైతు సంఘం గ్రామ కోలా నాగేశ్వరరావు, మేకపోతల వెంకటేశ్వరరావు లను అధ్యక్ష కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకునా రు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభ కరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గామాసు జోగయ్య, సిఐటియు నాయకులు చితారు కిషోర్,కోలా రాములు వడ్డారపు నరసింహారావు, సింహాద్రి రామారావు,వీర వెంకయ్య, పుల్లా రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల మర్యాద దినోత్సవం

## -ప్రయాణికులకు ఆర్టీసీ కీ చైన్లు, గులాబీలు అందజేసిన ఆర్ యం సరిరామ్
## -ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ హర్షనీయం



కల్లూరు మే16(సూర్య న్యూస్):
మర్యాదదినోత్సవం(కర్టసిడే )సందర్భంగా శుక్రవారం కల్లూరు బస్టాండ్ లో ప్రయాణికులకు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ. సరిరాం , గులాబీపూలు, ఆర్టీసీ ఎంబ్లంతో కూడిన కీ చైన్లను అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ వారి మన్ననలు పొందాలని కోరారు. ప్రయాణికులే సంస్థకు మూలాధారమని వారి పట్ల మర్యాదగా ప్రవర్తించడం మన బాధ్యత అని ఉద్యోగులకు సూచించారు. శుక్రవారం కర్టసి డే పురస్కరించుకొని సత్తుపల్లి డిపో పరిధిలో ఉన్న కల్లూరు బస్టాండ్ నందు ప్రయాణికులు అందరికీ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. వేసవిలో ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం హర్షణీయమని అందుకు దాతలు ప్రతి సంవత్సరం ముందుకు రావడం చాలా సంతోషకరమని అన్నారు. శుక్రవారం ఖమ్మం రీజియన్ పరిధిలోని ఖమ్మం, మధిర, సత్తుపల్లి, భద్రాచలం, మణుగూరు, కొత్తగూడెం డిపోలలో డిపో మేనేజర్ల ఆధ్వర్యంలో కర్టసి డే జరుపుతున్నట్లు ఆయన మర్యాదపూర్వక ప్రవర్తనతో ఎంతటి సమస్యనైనా అధిగమించవచ్చునని ఆర్టీసీ ఉద్యోగులు తప్పనిసరిగా ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కల్లూరు బస్టాండులో గత నాలుగు సంవత్సరాలుగా వేసవిలో ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బందికి 90 రోజులపాటు ఉచితంగా దాతలు మజ్జిగ పంపిణీ చేయడం హర్షనీయమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిప్యూటీ ఆర్ ఎం(ఓ అండ్ ఎమ్) మల్లయ్య, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధిని సమూలంగా నిర్మూలించాలి

## - జిల్లా వైద్యాధికారి డా. బానోతు కళావతి



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):
డెంగ్యూ వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని జిల్లా వైద్యాధికారి డా. బానోతు కళావతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మండల వైద్యురాలు డా. వేముల స్రవంతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో, గ్రామస్తులతో కలిసి శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ముందుగా డెంగ్యూ వ్యాధిపై అవగాహన కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి బానోతు కళావతి మాట్లాడుతూ దోమ.. పుట్టకుండా.. కుట్టకుండా చర్యలు తీసుకుని, డెంగ్యూ వ్యాధి రాకుండా నివారణకు తీసుకోవాలని, వ్యాధి నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆరోగ్య అవగాహన కల్పించారు. దోమల నివారణకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. లార్వా వ్యాప్తి చెందకుండా ఉండేందుకు పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా, మురికి గుంటలు ఏర్పడ కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమతెరలు కూడా వాడాలని సూచించారు. ప్రతీ శుక్రవారం " డ్రైడే-ఫ్రైడే" గా పాటించాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐఎల్ఆర్ గదులను, రోగుల గదులను ఆమె పరిశీలించారు. నార్మల్ డెలివరీ లు ఇంప్రూవ్ చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వేముల స్రవంతి, డిఇఎంఓ సాంబశివారెడ్డి హెల్త్ సూపర్వైజర్ లు దానయ్య, స్వర్ణమార్త, నర్సింగ్ ఆఫీసర్లు ఉదయశ్రీ అనూష ఫార్మసీ ఆఫీసర్ రాధా లతా ఏఎన్ఎంలు సరస్వతీ, సరోజ, కృష్ణవేణి, ఎల్ టి యాకోబ్, నాగరాజు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# వైద్యానికి వచ్చి కనపడకుండా పోయి...



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)
తన ఆరోగ్యం బాగోలేదని హాస్పటల్ కి వెళ్తానని చెప్పిన వృద్ధురాలు కనపడకుండా పోయిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది .పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల కాశమ్మ వైద్యం నిమిత్తం ఆటోలో కొనిజ ర్లలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ వచ్చినట్లు తెలిపారు. వైద్యులు అందు బాటులో లేకపోవడంతో బయటకు వచ్చిన కాశమ్మ కనపడకుండా పోయింది. అంతకుముందు పెద్ద గోపతి గ్రామీణ వికాస్ బ్యాంకులు 5 వేలు విత్ డ్రా చేసినట్లు సమాచారం. కుటుంబసభ్యులు, బంధువులు రాత్రంతా వెతికిన సమాచారం లభించకపోవడంతో కుటుంబ సభ్యులు కొనిజర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు.

# వైరా నాయి బ్రాహ్మణ పట్టణ అధ్యక్షునిగా కుదురుపాక వెంకటేశ్వర్లు



వైరా టౌన్ (సూర్య న్యూస్ ):-మే 16
వైరాలో శుక్రవారం జరిగిన నాయి బ్రాహ్మణ ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు పోటీపడ్డారు. అధ్యక్షుడిగా కుదురుపాక వెంకటేశ్వర్లు విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో 103 ఓట్లు పోలుగా, కుదురుపాక వెంకటేశ్వర్లు 52 ఓట్లు, దేవరకొండ శ్రీనివాసరావుకు 40, నంద్యాల పుల్లయ్యకు 11 ఓట్లు లభించాయి .ఈ ఎన్నికలను అందరూ కలిసి ప్రశాంతంగా నిర్వహించుకున్నారు. 12 ఓట్ల మెజార్టీతో కుదురుపాక వెంకటేశ్వర్లు విజయం సాధించారు ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు

# వ్యాపారి గాంధీకి నివాళ్లు ఆర్పించిన నేతలు...



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి మే 16)మండలం మాణిక్యారం కోయగుంపుకి చెందిన వ్యాపారి సీపీఐ(ఎం)సానుభూతిపరుడు గుండా గాంధీ సంస్మరణ కార్యక్రమం గురువారం జరిగింది. ఈకార్యక్రమానికి వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్, సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు లు హాజరై గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. గాంధీ కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాణిక్యారం ప్రాంత రైతులకు కావల్సిన పెట్టుబడి సాయం చేయటంలో గాంధీ ముందుండే వారన్నారు. సాయుధపోరాట యోధుడు కొత్తూరి కృష్ణమూర్తి అల్లుడ్నైన గాంధీ ఎలాంటి భేషాజాలకు లేకుండా అందరితో కలివిడిగా ఉండేవారన్నారు. ఆయన లేని లోటు కుటుంబానికే కాక ఈప్రాంతానికి తీరని నష్టమన్నారు. ఈకార్యక్రమంలో సోసైటీ డైరక్టర్ కొత్తూరి రామారావు, మాజీ సోసైటీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు భూక్యా రంగారావు, దారావత్ కిషన్, కరపటి సీతారాములు, వ్యాపారవేతలు తుళ్లూరి వెంకటేశ్వర్లు(పత్తిబాబు), కుంచారపు రవి, నాయకులు హన్మకొండ రమేష్, దారావత్ వికాస్, కాటేపల్లి నవీన్, కరపటి లక్ష్మయ్య, పాయం వెంకన్న, చాగంటి వెంకటేశ్వర్లు(చిన్న), భూక్యా హుస్సేన్, దారావత్ వస్రాం తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రంలో ఇంకెన్నాళ్లు... ఉండాలి

## -కాంటాలు వేయలేదని రైతులు ఆగ్రహం,-కేంద్రం నిర్వహకుల పై మండిపాటు

## -తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇంకా ఎన్నాళ్లు పడిగాపులు కాయాలని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.భారీ ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. నేలకొండపల్లి మండలం లోని అనాసాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం లో నెల రోజుల క్రితం రైతులు దాదాపు 10 వేల బస్తాలు ధాన్యం తీసుకొచ్చారు.కానీ నేటి వరకు కాంటాలు వేయకపోవటంతో రైతులు శుక్రవారం ఆందోళన చేపట్టారు.గ్రామం నుంచి రైతులు పెద్ద ఎత్తున ర్యాలీగా నేలకొండపల్లి తహశీల్దార్ కార్యాలయం వరకు వచ్చి ఆందోళన చేపట్టారు.పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తాసిల్దార్ వెంకటేశ్వర్లుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. సమస్యను వివరించారు. స్పందించిన తాసిల్దార్ జిల్లా అధికారులకు సమాచారం అందించారు.ఈ మేరకు సదరు అధికారులు వెంటనే కాంటాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా రైతు ప్రతినిధులు మాట్లాడుతూ... నెల రోజులుగా ధాన్యం కంటాల కోసం అడికాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాల వలన రైతులు తీవ్ర నష్టపోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రం నిర్వాహకులు జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా కింటాకు 7 కిలోల పైన మిల్లర్లు తరుగు తీస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా కేంద్రంలో కాంటాలు వేగవంతంగా చేపట్టడంతో పాటు దిగుమతులు దిగుమతులు శరవేగంగా చేపట్టాలని తరుగును నియంత్రించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# తిరంగ యాత్రను విజయవంతం చేయండి

## -బీజెపైయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన తిరంగ యాత్ర ను విజయవంతం చేయాలని బీజెపైయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పాకిస్తాన్ ఉగ్రవాదులను ఊచకోత కోసిన భారత సైన్యం కు దేశమంతా ఏకమై అభినందనలు తెలిపే తిరంగ యాత్ర ను ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞత చాటేందుకు బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టనున్న తిరంగ యాత్ర ను నిర్వహించనున్నట్లు తెలిపారు.సైనికుల పోరాట పటిమ ను కీరిస్తూ దేశం పై ప్రేమ ను చాటుతూ ప్రతీ ఒక్కరూ తిరంగా యాత్ర లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అదే విదంగా జిల్లాలో దాన్యం కొనుగోలు కేంద్రంలో వెంటనే కొనుగోలు శరవేగంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులు పెడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, ఉపాధ్యక్షుడు కళంగి వెంకటేశ్వర్లు.కే.గోపి పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కమిటి ఎన్నిక



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

రాజ్యాంగ పరిరక్షణ కమిటి ని మండల కేంద్రంలోని మసీద్ లో శుక్రవారం ఎన్నుకున్నారు.కమిటి నూతన అధ్యక్షుడు గా అబ్దుల్ సత్తార్, ఉపాధ్యక్షులు గా రహిం, కార్యదర్శి గా రసూల్, సహాయ కార్యదర్శి గా షేక్ సలాం,కోశాధికారిగా షేక్ ఖలీద్, గౌరవ సలహాదారులు గా ఖాదర్ బాబా,కార్యవర్గ సభ్యులు గా షేక్ రఫీ,సొందుమియా, నాగుల్ పాషా,హయిమ్, ఇమామ్,హుస్సేన్,అన్వర్ లు ఎన్నికైయ్యారు.ఈ సమావేశంలో రాజ్యాంగ పరిరక్షణ కమిటి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సాదిక్ ఆలీ,పాలేరు నియోజకవర్గం అధ్యక్షుడు నజీర్,మండల అధ్యక్షుడు సుభాన్,మసీద్ కమిటి అధ్యక్షుడు మైబువలీ షాకీర్ పాల్గొన్నారు.

# రాజకీయ జోక్యంతో అర్హులను అన్యాయం - బీఆర్ఎస్ నేత గౌసుద్దీన్



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి మే16)ప్రభుత్వ పథకాల అమలులో రాజకీయ జోక్యం పెరిగి అర్హులకు అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్.కె.గౌసుద్దీన్ విమర్శించారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల అమలులో విఫలమైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల అమలును అందరికి అమలు చేసి చూపిందన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టగానే రుణమాఫీ, రైతు బంధు ఎగవేశారన్నారు. రేషన్ కార్డులు, ఇండ్లు ఇస్తామని వాటిని ఎంపికల పేరుతోకాలయాపన చేస్తున్నారన్నారు. పథకాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, పైరవీ కారులకు తప్ప నిజమైన అర్హులకు అందటం లేదని క్షేత్రస్థాయిలో విచారణ చేస్తే తెలుస్తుందన్నారు. పారదర్శకంగా ప్రజాపాలన గ్రామసభలలో అర్హుల ఎంపిక చేస్తామని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలకు పెత్తనం ఇచ్చి ఎంపికను రాజకీయం చేసిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గ్రామసభలో పెట్టి నిజమైన లబ్ధిదారులకు లాటరీ ద్వారా ఎంపిక చేసి పేదల అండగా నిలిచిదని గుర్తుచేశారు. అర్హత కలిగిన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. పథకాలు పక్కదారి పట్టితే ప్రజలు తిరగబడే రోజులు వస్తున్నాయని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

## -సొంత ఖర్చులతో ఆటో సౌకర్యం కల్పించిన ఉపాధ్యాయులు

## -మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు.మండలం లోని కోనాయిగూడెం, ఆరెగూడెం,ఆచార్లగూడెం లో శుక్రవారం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పాఠశాల ద్వారా అందించే సౌకర్యాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గత రెండుళ్లు గా నూరు శాతం ఫలితాలు సాధిస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. కార్పోరేట్ స్థాయి లో ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు సమిష్టి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కోనాయిగూడెం, ఆచార్లగూడెం కు చెందిన విద్యార్థులు ఆరెగూడెం పాఠశాల కు వచ్చేందుకు ఉపాధ్యాయులు సొంత ఖర్చులతో ఆటో సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బసవేశ్వర రావు,బి వెంకన్న,షేక్ నాగుల మేర తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమంలో ఎటువంటి నిర్లక్షం వహించకూడదు

### జీఎంలతో సమీక్ష నిర్వహించిన సింగరేణి సంస్థ సి అండ్ ఎండీ



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థ పర్సనల్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్లతో శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్ సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటర్నల్, ఎక్స్టర్నల్ నియామకాలు, విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులపై తీసుకునే క్రమశిక్షణాచర్యలు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు, కారుణ్య నియమకాలు, పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్, పెన్షన్, గ్రాట్యుటీ చెల్లింపులు, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు, క్వార్టర్స్, ఉద్యోగుల పదోన్నతులు, పారిశ్రామిక సంబంధాలు వంటి అంశాలపై సమీక్షించారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించి ఎటువంటి ఫైల్స్ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, కార్మిక సంక్షేమం విషయంలో ఎటువంటి నిర్లక్షం వహించకూడదన్నారు. ముఖ్యముగా విధులకు గైర్హాజరు అయ్యే ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో కలసి కౌన్సెల్లింగ్ నిర్వహించాలని తద్వారా ఉద్యోగి క్రమం తప్పకుండా విధులకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్మెంట్, సిఎస్ఆర్ విభాగాల పనితీరుపై కూడా సమీక్షించటం జరిగినది. ఈ కార్యక్రమములో డైరక్టర్(పా), పి,పి కే.వెంకటేశ్వర్లు జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(పర్సనల్) ఐఆర్, పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) ఆర్సి బెర్నడెట్ నికోలస్, జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, ఈఈ సెల్ ఇంచార్జ్ ఏజేఎం మురళీధర్ రావు, హెచ్ఓడి(ఐఈ) బొజ్జ రవి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర కార్మిక సంఘాల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాయిదా – జేఏసీ



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** ఈనెల 20న జరగవలసిన జాతీయ సమ్మె కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర రంగాల సమాఖ్యలు, సంఘాల సంయుక్త వేదిక న్యూఢిల్లీలో సమావేశమై సమ్మెను జులై 9 కి మార్పు చేయడం జరిగిందని ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మల్లిఖార్జున్ రావు, వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, టిబిజికేఎస్ బ్రాంచి కార్యదర్శి గడప రాజయ్య పేర్కొన్నారు. శుక్రవారం పీవీకే గనిలో నిర్వహించిన ఫిట్ మీటింగ్‌లో జేఏసీ నాయకులు మాట్లాడుతూ పహల్గామ్‌లో 26 మంది అమాయకులను బలిగొన్న దారుణమైన ఉగ్రవాద దాడి తర్వాత దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను, భారత సాయుధ దళాల పోరాట సమ్మె చర్యలను కార్మిక సంఘాల నేతలు గమనించారన్నారు. పహల్గామ్‌లో అమాయక ప్రజలపై జరిగిన ఉగ్రవాద దాడిని ఉమ్మడి వేదిక తీవ్రంగా ఖండించారు, దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితిని సముచితంగా పరిశీలించిన తర్వాత, దేశంలోని బాధ్యతాయుతమైన దేశభక్తి పౌరులలో అంతర్భాగంగా ఉమ్మడి వేదిక, కార్మిక కోడ్‌ల అమలు,కార్మికులు, రైతులు, సాధారణంగా ప్రజల ఇతర చట్టబద్ధమైన డిమాండ్లకు వ్యతిరేకంగా నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను వాయిదా వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు గట్టయ్య, హుమాయూన్, ఎస్. నాగేశ్వరరావు, బూటక రాజేశ్వరావు , చిలకరాజయ్య, సకినాల సమ్మయ్య, గడల నరసింహారావు, హరీష్, కూసన వీరభద్రం, బోరింగ్ శంకర్, వల్లాల సాంబమూర్తి , కృష్ణ, రామస్వామి, సీతారాం, బాలు, రాంమోహన్, వీరన్న, సుమన్, రమాకాంత్, చిరంజీవి పాల్గొన్నారు.

# పెనాల్టీ విధానంలో మార్పులను అన్ని విభాగాలకు వర్తింపచేయాలి

### ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డైరెక్టర్ పాకి వినతిపత్రం అందజేత



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) –** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సివిల్ విభాగంలో యూనిట్ సిస్టం టెండర్స్ లో పెనాల్టీ విధానంలో 25% సవరణలు చేస్తూ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని ప్రయివేట్ సెక్యూరిటీ,గెస్ట్ హౌస్ లు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, సిస్టమ్ ఆపరేటర్లు, వీటిఎస్ తదితర విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు వర్తింపచేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, ఎఐటియుసి నాయకులు శుక్రవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో డైరెక్టర్ పి పి అండ్ పా కె వెంకటేశ్వర్లు కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఏఐటియుసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్ లు మాట్లాడుతూ సింగరేణిలో అనేక సంవత్సరాలుగా యూనిట్ రేట్ సిస్టం కింద లేబర్ సప్లై టెండర్స్ లో పెనాల్టీ విధానం వల్ల కాంట్రాక్టు కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సింగరేణి యాజమాన్యంపై గుర్తింపు కార్మిక సంఘం, ఏఐటీయూసీ సహకారంతో చేసిన ఒత్తిడి ఫలితంగా సివిల్ టెండర్స్ లో పెనాల్టీ విధానములో మార్పులు తెచ్చారని తెలిపారు. దీని మూలంగా సివిల్ విభాగం కాంట్రాక్ట్ కార్మికులకు కొంత వత్తిడి తగ్గి ఉపశమనం కలిగిందన్నారు. ఇదేవిధంగా ప్రైవేటు సెక్యూరిటీ, సింగరేణి గెస్ట్ హౌస్, గార్డెన్స్, నర్సరీలు, వెహికల్ ట్రాకింగ్ సిస్టం, సిస్టమ్స్ ఆపరేటర్స్ తదితర విభాగాల టెండర్స్ లో కూడా పెనాలిటి విధానంలో మార్పులను తీసుకువచ్చి కాంట్రాక్టు కార్మికులకు వత్తిడి లేకుండా చేయాలనీ, అనవసరంగా అదనంగా కార్మికులను రిక్రూట్మెంట్ చేసుకునే విధానానికి స్వస్తిపలకాలని కోరారు. ఈ సందర్భంగా జిఎం వెల్ఫేర్, జీఎం ఐ ఆర్ అండ్ పిఎం, జిఎం పర్చేజ్ కు వినతి పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఎఐటియుసి నాయకులు ఎం చంద్రశేఖర్, సిహెచ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

### ప్రజా ఆకాంక్షను ప్రభుత్వం గౌరవించాలి

### వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నిరసన

### మావోయిస్టులతో శాంతి చర్చలకై పాల్వంచలో ర్యాలి




**పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్) –** మధ్య భారతంలోని ఛత్తీస్ గడ్ తథీతర రాష్ట్రాలలో ఆపరేషన్ కగర్ పేరుతో ఆదివాసీలపై సాగిస్తున్న మారణహోమం ఆపాలని, మావోయిస్టులతో తక్షణమే శాంతి చర్చలు నిర్వహించాలని అఖిలపక్ష నాయకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పాల్వంచలోని అంబేద్కర్ కూడలిలో శుక్రవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ జిల్లా కన్వీనర్ దేవాదానం,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, ఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సీతారామయ్య,బ హుజన ఐక్య వేదిక జిల్లా నాయకులు శనగ రామచందర్, సీపీఐ నాయకులు నిమ్మల రాంబాబు, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు మంజూరు, పౌర హక్కుల సంఘం(సిఎల్ సి)జిల్లా అధ్యక్షులు ఉపేంద్రరావు,జన చైతన్య వేదిక నాయకులు సాగర్, సీపీఐ నాయకులు అల్సర్, రామాచారి, తెలంగాణ ఉద్యమకారులు సంఘం నాయకులు శ్రీపాద సత్యనారాయణ, ఐఎఫ్‌టియూ నాయకులు శ్రీను, అఫ్జల్,బి రాంబాబు నరసింహారావు రవి రమేష, శతదితరులు పాల్గొన్నారు.

# ఏళ్లుగా కాంగ్రెస్‌లా ఉన్న ఎస్సి కార్యకర్తలకు తీవ్ర అన్యాయం

### పార్టీ కొరకు పనిచేసినా సమూచి గౌరవం దక్కలేదు : మంద బాబు

### పార్టీలు మారిన వారికి పదవులిస్తున్నారని వ్యాఖ్య



**జూలూరుపాడు సూర్య(మేజర్ న్యూస్) –** కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. లేకున్నా పార్టీని అంటిపెట్టుకుని నిస్వార్ధంతో పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ విస్మరిస్తోందని, ఆ పార్టీ దళిత నాయకుడు మంద బాబు విమర్శించారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా గత కొన్నేళు ్లగా కొనసాగుతున్న తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పలు పార్టీలు మారిన నాయకుడికి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు ఇవ్వడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లేని పదేళ్ల తాను ముందుండి అనేక కార్యక్రమాలు నిర్వహించానని,అనేకమార్లు నిర్బంధాలకు గురయ్యాయని మాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కొరకు శక్తి వంచన లేకుండా తాను కృషి చేశానని,పార్టీ కోసం కష్టపడ్డ తనను గుర్తించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందన్నారు. వివిధ రాజకీయ పార్టీల్లో చేరి ప్రభుత్వ పథకాలు,పదవులు పొంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీలొ చేరిన వారికి పదవులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇదే విషయమై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య ను త్వరలో కలసి నిస్వార్ధంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పార్టీలో జరుగుతున్న అన్యాయంపై వివరించనున్నట్లు మంద బాబు తెలిపారు.

# ఏడిస్ ఈజిప్టె దోమ చిన్నదే కానీ దాని కాటు పెను ప్రమాదం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా స్థానిక వైద్యాధికారి కందుల దినేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులో డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ శు క్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నిల్వ ఉన్న మంచినీటిలో వృద్ధిచెంది పెరిగే ఈ ఏడిస్ దోమ డెంగ్యూ వైరస్ ఉన్న వ్యక్తులను కుట్టి ఆరోగ్యవంతులను కుట్టడం ద్వారా ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి త్వరగా వ్యాపిస్తుందని, ఈ వ్యాధి లక్షణాలు అయిన తీవ్రమైన తలనొప్పి, అధిక జ్వరం, కండరాలు కీళ్ల నొప్పులు, కంటి వెనకాల నొప్పి, వాంతులు వికారం, నీరసం చర్మంపై దద్దుర్లు లాంటి లక్షణాలు కనిపిస్తాయని, పై లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగ్యూ నిర్ధారణ కొరకు చేసే ,ఎలిసా పరీక్ష చేయించుకోవాలని, వ్యాధి నిర్ధారణ జరిగితే వెంటనే ,ఆలస్యం చేయకుండా చికిత్స తీసుకోవాలని, వ్యాధి తీవ్రత అధికం అయితే, శరీరంలో ప్లేట్ లెట్ల సంఖ్య పడిపోయి, అంతర్గత రక్తస్రావం జరిగి ,ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడవచ్చు అని తెలిపారు. వ్యాధి వచ్చిన తర్వాత బాధపడే కంటే, వ్యాధి రాకుండా ఉండడానికి ,అన్ని రకాల నివారణ చర్యలు ప్రజలు స్వచ్ఛందంగా తీసుకోవాలని కోరారు. దోమ పెరగడానికి అవకాశం ఉన్న, ఇంటి లోపల ఇంటి చుట్టూ ఉన్న నీటి నిల్వలు, నిరంతరం తొలగించాలని, ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని ,గ్రామాలలో ఉన్న మురికి కాల్వల్లో చెత్తాచెదారం వేయడం ద్వారా, నీటి నిల్వలు పెరిగి వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని ,పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ,ఈ వ్యాధిపై ఇంటిలో ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కంచర్ల వెంకటేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ,ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ ,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగు బండి వెంకటేశ్వర్లు ,కౌసల్య సింగ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ధరణి ,అమూల్య, హారిక, ఇంద్రజ, నాగలక్ష్మి ,ఫార్మసీ ఆఫీసర్ శశికళ ,కిరణ్ ,కుమారి, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, గంటా శ్రీనివాస్ ,అరుణకుమారి ,ధనసరి రాంబాబు పాల్గొన్నారు.